తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శనివారం

17 ఆగష్టు 2024

సంపుటి : 02

సంచిక : 72

పేజీలు : 10

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## నేడు దేశవ్యాప్తంగా 24 గంటల పాటూ వైద్య సేవలు బంద్



- ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రకటన

న్యూఢిల్లీ, కోల్‌కతాలోని ఆర్‌జి కర్ ఆసుపత్రిలో 31 ఏళ్ల జూనియర్ డాక్టర్ అత్యాచారం, హత్యపై దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి. జూనియర్ డాక్టర్ హత్యకేసులో నిందితులను శిక్షించాలని ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్న సంగతి తెలిసిందే. గత ఏడు రోజులుగా ఆరోగ్య సేవలు స్తంభించగా, తోటి

-మిగతా 2 లో

## ఎస్ఎస్ఎల్వీ-డీ3 ప్రయోగం విజయవంతం



శ్రీహరికోట, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ.. ఇస్రో మరో ఘనత సాధించింది. శ్రీహరికోట షార్ నుంచి రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఇవాళ ఉదయం సరిగ్గా 9 గంటల 17 నిమిషాలకునిప్పులు చిమ్ముతూ అంతరిక్షంలోకి వెళ్లింది. 17 నిమిషాల పాటు సాగిన ఈ ప్రయోగం సక్సెస్ కావడంతో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. కాగా..

-మిగతా 2 లో



# బీఆర్ఎస్ ని బీజేపీలో విలీనం చేయడం తథ్యం


### విలీనం అయిన వెంటనే కేసీఆర్ కు గవర్నర్ పదవి

- కేటీఆర్ కు కేంద్రమంత్రి పదవి వస్తుంది
- రాష్ట్రంలో హరీష్ రావు ప్రతిపక్ష నేత అవుతారు
- సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

తరంగాలు-న్యూఢిల్లీ

బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేయడం తథ్యమని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేతలు ఖండించినా.. అది ఎప్పటికీ జరుగి తీరుతుందని అన్నారు. విలీనం అయిన వెంటనే కేసీఆర్ కు గవర్నర్ పదవి, కేటీఆర్ కు కేంద్రమంత్రి పదవి వస్తుందని అన్నారు. రాష్ట్రంలో హరీష్ రావు ప్రతిపక్ష నేత అవుతారని

-మిగతా 2 లో




## జమ్ము-కశ్మీర్, హర్యానా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు

- సెప్టెంబర్18న తొలిదశ, 25న రెండో దశ ఎన్నికలు
- అక్టోబర్1న మూడో దశ ఎన్నికలు.. అక్టోబర్4న ఫలితాలు
- మొత్తం 90 నియోజకవర్గాలకు ఎన్నికలు
- ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ

తరంగాలు-న్యూఢిల్లీ

జమ్ము-కశ్మీర్‌తో పాటు హర్యానా రాష్ట్రాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలిసారి కశ్మీర్‌లో ఎన్నికలు జరుగుతున్నాయి. పలు దశల్లో సమీక్షల అనంతరం కశ్మీర్‌లో ఎన్నికలకు ఏర్పాట్లు చేశామన్నారు. అన్ని పార్టీల అభిప్రాయాలు కూడా తీసుకున్నామని.. ఈసీ రాజీవ్‌కుమార్ తెలిపారు. మొత్తం మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. సెప్టెంబర్18న తొలిదశ, 25న రెండో దశ, అక్టోబర్1న మూడో దశ ఎన్నికలు జరుగుతాయి. ఫలితాలు అక్టోబర్4న వెలువడతాయి. మొత్తం 90

-మిగతా 2 లో



## చంద్రబాబుతో టాటా గ్రూప్ చైర్మన్ భేటీ

- ప్రణాళికలు అందించేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్
- పారిశ్రామిక అభివృద్ధికి సూచనలు, సలహాలు
- స్టేట్ ఆఫ్ సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ సంస్థ ఏర్పాటు


తరంగాలు-అమరావతి,

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సమావేశం అయ్యారు టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్.. పారిశ్రామిక అభివృద్ధికి సూచనలు, సలహాలు ఇచ్చేందుకు, ప్రణాళికలు అందించేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది రాష్ట్ర ప్రభుత్వం.. దేశంలో పేరున్న పారిశ్రామిక వేత్తలు, ఆయా

-మిగతా 2 లో

## హైదరాబాద్ నగరంలో పలుచోట్ల భారీ వర్షం

### మరో రెండ్రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం



హైదరాబాద్, బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో హైదరాబాద్ నగరంలో పలుచోట్ల భారీ వర్షం కురుస్తుంది. మరో రెండు గంటల పాటు భారీ వర్షం కురుస్తుందని హైదరాబాద్

-మిగతా 2 లో

# రుణమాఫీ మొత్తం బోగస్



- అడ్డమైన ఆంక్షలు.. అర్థంలేని షరతులు
- అన్నదాతలను సిఎం నిండాముంచారు
- రుణమాఫీ పేరిట సీఎం మోసానికి తెరలేపారు
- రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం

తరంగాలు-హైదరాబాద్,



రుణమాఫీ పేరిట సీఎం రేవంత్ రెడ్డి మోసానికి తెరలేపారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రుణమాఫీ మొత్తం బోగస్ అని.. మిలియన్ డాలర్ల జోక్‌గా తేలిపోయిందని విమర్శించారు. అందుకే దాని నుంచి అటెన్షన్ డైవర్షన్ చేయడానికే ఈ రకమైన విన్యాసాలు చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.

-మిగతా 2 లో



## ఎమ్మెల్సీగా ప్రమాణంచేసిన కోదండరాం, అమీర్ అలీఖాన్

ప్రమాణం చేయించిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

హైదరాబాద్,

తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరామ్, అమీర్ అలీఖాన్‌లు శాసనమండలిలో అడుగుపెట్టారు. ఈ మేరకు ఇద్దరితో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రమాణం చేయించారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్ అలీఖన్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారికి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్సీ సి.మహేష్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్సీగా

-మిగతా 2 లో



# మంకీఫాక్స్ అంటువ్యాధి

- మంకీఫాక్స్‌ను గ్లోబల్ ఎమర్జెన్సీగా ఆరోగ్య సంస్థ ప్రకటన
- ఆఫ్రికా దేశంలో 17,500 మంకీ ఫాక్స్ కేసులు నమోదు
- హైదరాబాద్‌లోనూ అప్రమత్తమైన అధికారులు

న్యూఢిల్లీ, కరోనా కంటే మంకీఫాక్స్ డేంజర్,ఇది అంటువ్యాధి అని ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ ఎమర్జెన్సీగా ప్రకటన జారీ చేయడంతో హైదరాబాద్ నగరంలో అలర్ట్ ప్రకటించారు. ఆఫ్రికా దేశ విద్యార్థులు హైదరాబాద్ నగరంలో ఉన్న నేపథ్యంలో అప్రమత్తత ప్రకటించారు.ఆఫ్రికా దేశంలో ఇప్పటికే 17,500 మంకీ ఫాక్స్ కేసులు నమోదయ్యాయి.

-మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# నేడు దేశవ్యాప్తంగా 24 గంటల
## పాటూ వైద్య సేవలు బంద్

(మొదటి తరువాయి)

విద్యార్థికి న్యాయం చేయాలంటూ జూనియర్ డాక్టర్లు ఆందోళన కొనసాగిస్తున్నారు. ఇప్పటికే పలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఔట్ పేషెంట్, అత్యవసర సేవలు నిలిచిపోవడంతో రోగులు అవస్థలు పడుతున్నారు.కాగా, ఆసుపత్రిని సందర్శించిన గవర్నర్ బోస్ సంబంధిత జూనియర్ వైద్యులతో మాట్లాడారు. దేశంలోని అన్ని నగరాల్లో వైద్యులు నిరసనలు తెలుపుతున్నారు. విధుల నుంచి బహిష్కరించిన బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా ట్రైనీ డాక్టర్ హత్యకు నిరసనగా రేపు దేశవ్యాప్తంగా అన్ని ఆసుపత్రుల్లో వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రకటించింది. 17వ తేదీ శనివారం ఉదయం 6 గంటల నుంచి 18వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటల వరకు 24 గంటల పాటు వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. అయితే, అత్యవసర వైద్య సేవలకు మినహాయింపు ఉంటుంది. ఈ మేరకు అర్ధరాత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. మరోవైపు జూనియర్ డాక్టర్ హత్యపై పశ్చిమ బెంగాల్ అర్ధరాత్రి ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

# ఎస్ఎస్ఎల్వీ-డీ3 ప్రయోగం విజయవంతం

(మొదటి తరువాయి)

175 కిలోల ఈవోఎస్-08 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టినట్లు ఇస్రో ఛైర్మన్ ప్రకటించారు. పర్యావరణం, ప్రకృతి విపత్తులను పర్యవేక్షణ టార్గెట్ గా సైంటిస్టులు ఈ మిషన్ ను ప్రవేశపెట్టారు.ఈ ఎస్ఎస్ఎల్వీ-డీ3 రాకెట్ బరువు 119 టన్నులు, ఎత్తు 34 మీటర్లు, వెడల్పు 2 మీటర్లుగా ఉన్నాయి. భూ ఉపరితలం నుంచి 475 కిలోమీటర్ల ఎత్తున శాటిలైట్‌ని కక్ష్యలోకి ప్రవేశపెట్టేలా డిజైన్ చేశారు. ఈవోఎస్-08 శాటిలైట్ బరువు 175.5 కిలోలు. ఇక ఈ శాటిలైట్‌లో మూడు పే లోడ్స్‌ని ఇస్రో శాస్త్రవేత్తలు అమర్చారు. అవి ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్‌ఫ్రారెడ్ , పేలోడ్ మిడ్-వేవ్, లాంగ్ వేవ్ ఇన్‌ఫ్రా-రెడ్‌లు.. ఇవి భూమికి సంబంధించిన చిత్రాలను క్యాప్చర్ చేస్తుంది. అలాగే ఇవి తీసిన పిక్స్ ని పరిశీలించి వాతావరణం పరిస్థితులు, విపత్తులపై అధ్యయనం నిర్వహిస్తారు. ఈ ఉపగ్రహం ఏడాది పాటు సేవలను అందజేయనుంది. విపత్తు నిర్వహణలో ఈ సమాచారం ఉపయోగపడుతుందని ఇస్రో తెలిపింది. అంతేకాదు, ఇది %బూూం% ప్రాజెక్ట్‌కు అవకాశాలను తీసుకొస్తుందని, సరికొత్త మిషన్లకు శ్రీకారం చుడుతుందని ఇస్రో చెబుతోంది. పీఎస్ఎల్వీ ప్రయోగాలకు ఎక్కు సమయం, ఖర్చు కూడా అధికమే. కానీ, ఎస్ఎస్ఎల్వీ చాలా ప్రత్యేకమైనది. తక్కువ ఖర్చు, సమయం, పరిమిత మానవవనరుల సాయంతో కేవలం 72 గంటల వ్యవధిలో ప్రయోగానికి సిద్ధం చేయవచ్చు.

# హైదరాబాద్ నగరంలో పలుచోట్ల భారీ వర్షం

(మొదటి తరువాయి)

వాతావరణ కేంద్రం ప్రకటించింది. భారీ వానతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రుతుపవనాల ప్రభావంతో రానున్న రెండు రోజుల పాటు హైదరాబాద్‌లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మరికొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది.ఆగస్టు 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి, సంగారెడ్డి, మెదక్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, సూర్యాపేట, మహబూబ్, వరంగల్, సూర్యపేట, హనుమకొండ, మేడ్చల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గురువారం రాత్రి 9 గంటల వరకు సికింద్రాబాద్‌లోని పాటిగడ్డలో అత్యధికంగా 74.8 మి.మీ, బన్సీలాల్‌పేటలో 73.0 మి.మీ వర్షం కురిసింది. వర్షపాతం నమోదైనట్లు తెలంగాణ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ (టీజీడీపీఎస్) అధికారులు వెల్లడించారు. ముషీరాబాద్‌లో 73, రామచంద్రాపురంలో 68.5, కూకట్‌పల్లిలో 64.8 మి.మీ. వర్షపాతం నమోదైంది. జిల్లాల విషయానికి వస్తే సంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా 93.5 మిల్లీమీటర్లు, నాగర్ కర్నూల్ జిల్లాలో 87 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అధికారులు హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేశారు. ఏవైనా సమస్యలు ఉంటే, దయచేసి 040-21111111 లేదా 9000113667కు కాల్ చేయండి.

# మంకీఫాక్స్ అంటువ్యాధి

(మొదటి తరువాయి)

ఈ మహమ్మారి వల్ల 460 మంది మరణించారు. ఇది అంటువ్యాధి కావడంతో ఆఫ్రికన్ విద్యార్థులు హైదరాబాద్ నగరంలో ఎక్కువగా ఉన్నందున డబ్ల్యూహెచ్ఓ హెచ్చరికతో హైదరాబాద్ వైద్యాధికారులు అప్రమత్తమయ్యారు. ఆఫ్రికాలో మంకీపాక్స్ వైరస్ కేసులు పెరుగుతుండటంతో ఆఫ్రికన్ యూనియన్ హెల్త్ వాచ్‌డాగ్ ప్రజారోగ్యశాఖ అత్యవసర పరిస్థితిని ప్రకటించింది.ఈ వైరస్ వ్యాప్తి పలు ఆఫ్రికన్ దేశాల్లో, డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో వ్యాపిస్తుంది.మంకీపాక్స్‌ను కాంటినెంటల్ సెక్యూరిటీ పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటిస్తున్నామని ఆఫ్రికా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ అధిపతి జీన్ కసేయా చెప్పారు.-ఆఫ్రికన్ విద్యార్థులు ఉన్నత విద్య కోసం ఎక్కువ మంది హైదరాబాద్ నగరానికి వచ్చి ఉన్నందున, ఈ అంటు వ్యాధి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.ఉన్నత విద్య అభ్యసించే ఆఫ్రికన్ విద్యార్థులకు హైదరాబాద్ ప్రముఖ గమ్యస్థానంగా ఉంది.డబ్ల్యూహెచ్ఓ హెచ్చరికతో హైదరాబాద్ వైద్యాధికారులు అప్రమత్తమయ్యారు. దీంతో ఆఫ్రికన్ విద్యార్థులపై వైద్యులు దృష్టి సారించారు. ఆఫ్రికాలో 2022వ సంవత్సరంలో మంకీఫాక్స్ వ్యాధిని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ గుర్తించింది.ఈ వైరస్ మశూచి వంటి లక్షణాలతో కూడిన వైరల్ జూనోటిక్ వ్యాధి అని తేలింది. ఈ వైరస్ మంకీపాక్స్ వైరస్ వల్ల సంభవిస్తుంది.ఈ వ్యాధిని మొదటిసారిగా 1958వసంవత్సరంలో కోతుల్లో కనుగొన్నారు. మొదటి మానవ కేసు 1970వ సంవత్సరంలో డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో వెలుగుచూసింది. 2003వ సంవత్సరంలో ఆఫ్రికా వెలుపల మొట్టమొదటి మంకీపాక్స్ వ్యాప్తి అమెరికాలో వెలుగుచూసింది. మంకీఫాక్స్ వైరస్ గాలి ద్వారా సంక్రమించే కోవిడ్‌లా కాదు.ఈ వైరస్ సోకిన వ్యక్తులతో ప్రత్యక్ష పరిచయం, లైంగిక సంపర్కం లేదా గాయాలతో సన్నిహిత సంబంధం ద్వారా మాత్రమే వ్యాధి సోకుతుంది. మంకీఫాక్స్ లక్షణాలు:మంకీఫాక్స్ వైరస్ లక్షణాలు శోషరస గ్రంథుల వాపు, జ్వరం, తలనొప్పి, శరీర నొప్పులు, తీవ్ర బలహీనతలుంటాయి.

# బీఆర్ఎస్ ని బీజేపీలో విలీనం చేయడం తథ్యం

(మొదటి తరువాయి)

అన్నారు. విలీనం, పదవులు రాగానే.. కవితకు నాలుగు రాజ్యసభ సీట్లతో సమానంగా బెయిల్ వస్తుందని వెల్లడించారు. అదేవిధంగా బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీలు బీజేపీలో విలీనమయ్యే అవకాశం ఉందని రేవంత్ వ్యాఖ్యానించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఫుల్ బిజీ షెడ్యూల్ లో ఉన్నారు. ఢిల్లీలో ఫాక్స్‌కాన్-యాపిల్ మ్యానుఫ్యాక్చరర్స్ కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమావేశమయ్యారు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన పెట్టుబడులే లక్ష్యంగా సాగిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి సొంత దేశంలో వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఫాక్స్‌కాన్-యాపిల్ మాన్యుఫ్యాక్చరర్స్ కంపెనీ ప్రతినిధులతో భేటీ అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి అధికార యంత్రాంగంలోని పెద్దలను కూడా కలిసే అవకాశం ఉందని తెలిపారు. ఇక కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ లు సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం అయ్యే అవకాశం ఉంది. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులపై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ చర్చించనున్నారు. వరంగల్‌లో జరిగే రైతు కృతజ్ఞత సభకు రాహుల్ గాంధీని సీఎం ఆహ్వానించనున్నారు. రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సోనియాను ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రెండు మూడు రోజుల పాటు సీఎం రేవంత్ ఢిల్లీలోనే ఉండనున్నారు.

# రుణమాఫీ మొత్తం బోగస్

(మొదటి తరువాయి)

రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చెబుతున్న ఈ రుణమాఫీ.. స్వతంత్ర భారత దేశంలోనే రైతులకు జరిగిన అతిపెద్ద మోసమని కేటీఆర్ మండిపడ్డారు. ఒక దారుణమైన దగా, ఒక మాయ అని అన్నారు. రైతన్నలతో క్రూరమైన పరిహాసం ఆడిందని కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. అడ్డగోలు ఆంక్షలు, అర్థం లేని షరతులు, కూతలు-కోతలతో రైతు రుణమాఫీ ఉందన్నారు. అన్నదాతలను కాంగ్రెస్ పార్టీ నిండా ముంచిందని అన్నారు. అర్హులైన రైతుల్లో సగం మందికి కూడా రుణమాఫీ జరగలేదని తెలిపారు. రెండు లక్షల రుణమాఫీ కోసం 40వేల కోట్లు అవుతుందని రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి ముందు చెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు. ఒక సంవత్సరం నేను కడుపుగట్టుకుంటే ఈ డబ్బును అనాయసంగా కట్టేయొచ్చని రేవంత్ చెప్పిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. ఎన్నికలు అయిపోగానే మళ్లీ ఈ లెక్క మారింది.. 31వేల కోట్లతో రుణమాఫీ చేయాలని కేబినెట్ తీర్మానించిందని తెలంగాణ సీఎంవో జూలైలో ఒక ట్వీట్ చేసిందని తెలిపారు. రుణం తీసుకున్న ప్రతి ఒక్కరూ అర్హులే అని ఎన్నికల ముందు చెప్పారని.. ఇప్పుడు కొర్రీలు పెడుతున్నారని విమర్శించారు. రుణమాఫీ లెక్కలు చూస్తే.. ఉద్యోగికి రుణమాఫీ కట్.. పెన్షనర్‌కు కట్.. ఇన్‌కం ట్యాక్స్ కట్టేటోళ్లకు కట్.. రేషన్ కార్డు లేకుంటే కట్ చేశారని కేటీఆర్ అన్నారు. ఇవన్నీ ఎన్నికల ముందు చెప్పలేదని అన్నారు. సీఎం అంటే నిజానికి చీఫ్ మినిస్టర్.. కానీ ఇప్పుడు కటింగ్ మాస్టర్‌లా పరిస్థితి అయిపోయిందని ఎద్దేవా చేశారు. 60 శాతం మందికి ఎగ్గొట్టి.. కేవలం 40 శాతం మందికి చేసి.. 100 శాతం రుణమాఫీ చేశామని చెప్పుకుంటున్న మొట్ట మొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. ఇంతకుమించిన దగా, మోసం, రైతు ద్రోహం మరొకటి ఉండదని విమర్శించారు. సవాలక్ష కొర్రీలు, దిక్కుమాలిన ఆంక్షలతో మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను బ్యాంకులు, అధికారుల చుట్టూ పడిగాపులు గాచే పరిస్థితి తీసుకొచ్చారని అన్నారు. అంకెలు మార్చి.. రంకెలు వేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు. మార్పు మార్పు అని రైతులను ఏమార్చారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మొదటి మోసం.. లోక్‌సభ ఎన్నికలకు ముందు దేవుడి మీద ఒట్లు పెట్టి రెండో మోసం.. కేసీఆర్ మీద ద్వేషం.. సకలజనులకు మోసం.. అనేది ప్రభుత్వ పాలసీగా ఉందని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ మోసం, రెండు లక్షల ఉద్యోగాలు మోసం.. ఆడబిడ్డలకు నెలకు రూ.2500 మోసం, తులం బంగారం మోసం, విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు మోసం, 4వేల నిరుద్యోగ భృతి మోసం, జాబ్ క్యాలెండర్ మోసం, దళితులకు 12లక్షలు ఇస్తామన్న మోసం, ఆటో అన్నలకు ఏడాదికి 12 వేలు మోసం, రైతు కూలీలకు నెలకు వెయ్యి మోసం, కౌలు రైతులకు రైతు భరోసా మోసం.. మొత్తంగా చూస్తే రుణమాఫీనే అతిపెద్ద మోసం అని విమర్శించారు.రుణమాఫీకి ఎన్నికల ముందు చెప్పింది 40వేల కోట్లు, కేబినెట్ తీర్మానంలో చెప్పింది 31వేల కోట్లు, బడ్జెట్‌లో చెప్పింది 26వేల కోట్లు అని చెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ ఆఖరకు నిన్నటివరకు జరిగిన రుణమాఫీ కేవలం 17,934 కోట్లు మాత్రమే అని తెలిపారు. 22,37,748 మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని చెప్పారు. ఇన్ని కోతలు పెట్టి.. పంద్రాగస్టులోపు రుణమాఫీ చేస్తామని దేవుళ్ల మీద ఒట్లు పెట్టి.. చిల్లర మాటలు, చిల్లర కూతలు అని విమర్శించారు. ఇందులో కూడా ఎన్ని వస్తాయో, ఎన్ని ఖాతాల్లో పడతాయో, దానికి సంబంధించి ఎన్ని కటింగ్‌లు ఉంటాయో తెలియదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మొదటి దఫాలో ఒకటే టర్మ్‌లో 35 లక్షల మంది రైతులకు 17వేల కోట్ల రుణమాఫీ చేశామని కేటీఆర్ చెప్పారు. మొదటి టర్మ్‌లో లక్ష రూపాయల వరకే రుణమాఫీ చేస్తే.. 35 లక్షల మంది రైతులకు 17వేల కోట్ల రుణమాఫీ అయ్యిందని అన్నారు. ఇప్పుడు రెండు లక్షల రుణమాఫీకి కూడా 17,934 కోట్లు అవుతుందని ప్రశ్నించారు. ఈ ఒక్క లెక్కతో కాంగ్రెస్ రుణమాఫీ ఎంత దగానో, ఎన్ని లక్షల మందిని ముంచారో అర్థమవుతుందని అన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు రుణమాఫీ చేసి, రైతుబంధు కూడా వేశామని చెప్పారు. మొత్తంగా చూస్తే.. 72వేల కోట్ల రైతుబంధును అకౌంట్లలో డిపాజిట్ చేశామని తెలిపారు. అదే సమయంలో దాదాపు 30వేల కోట్లు రుణమాఫీ చేశామని అన్నారు. అంటే రైతులకు రుణమాఫీ, రైతుబంధు రూపంలో లక్ష కోట్లు ఇచ్చామని స్పష్టం చేశారు. వానకాలానికి ఇవ్వాల్సిన రైతుభరోసా 11,400 కోట్లు ఎగ్గొట్టావ్ కదా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జూలైలో రైతుబంధు పడేదని.. ఇవాళ రైతుబంధు పడిందా? అని అడిగారు.

# జమ్ము-కశ్మీర్, హర్యానా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు

(మొదటి తరువాయి)

నియోజకవర్గాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. అటు హర్యానలోని 90 నియోజకవర్గాలకు ఒకేసారి ఎన్నికలు జరగనున్నాయి. అక్టోబర్ 1న సింగిల్‌ఫేజ్‌లో పోలింగ్ జరగనుంది. ఫలితాలు 4న వెలువడతాయి. అక్టోబర్6 వరకూ రాష్ట్రంలో కోడ్ కొనసాగుతుంది. కాగా జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత ఇదే తొలి అసెంబ్లీ ఎన్నికలు. ఆగస్టు 9న చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ తన బృందంతో జమ్మూ కాశ్మీర్‌లో పర్యటించారు. వీలైనంత త్వరగా ఇక్కడ ఎన్నికలు నిర్వహించేందుకు కమిషన్ కట్టుబడి ఉందని చెప్పారు. 2024 సెప్టెంబర్ 30లోగా జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. వీలైనంత త్వరగా జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించాలని, అక్కడ ఎన్నికలు నిర్వహించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఎన్నికల సంఘం ప్రకారం.. ఉత్తర కాశ్మీర్‌లోని జిల్లాల్లో చాలా సవాళ్లు ఉన్నాయి. ఇక్కడ చాలా ప్రాంతాలు సున్నితమైనవిగా పరిగణించబడుతున్నాయి. ఉత్తర కాశ్మీర్‌లో అనంత్‌నాగ్, బారాముల్లా, బుద్గాం, బందిపూర్, గందర్‌బల్, కుప్వారా, కుల్గాం, పుల్వామా, షోపియాన్, శ్రీనగర్ జిల్లాలు సున్నిత జిల్లాలుగా పరిగణించబడగా, దక్షిణ కాశ్మీర్‌లో కథువా, సాంబా, రియాసి, జమ్ము, ఉధంపూర్ వంటి జిల్లాలు సున్నిత జిల్లాలుగా పరిగణించబడ్డాయి.జమ్మూ కాశ్మీర్‌లో ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించవచ్చని వర్గాల సమాచారం. జమ్మూకశ్మీర్‌లో చివరిసారిగా 2014లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఏడాది కూడా ఐదు దశల్లో ఎన్నికలు జరిగాయి. బీజేపీ, పీడీపీ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. మెహబూబా ముఫ్తీ రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారు. అయితే 2018లో సార్వత్రిక ఎన్నికలకు ముందు భాజపా కూటమిని విచ్ఛిన్నం చేయడంతో మెహబూబా ముఫ్తీ ప్రభుత్వం పడిపోయింది. ఆ తర్వాత 2019లో లోక్‌సభ ఎన్నికలు జరిగాయి కానీ అసెంబ్లీకి ఎన్నికలు జరగలేదు.జమ్మూ కాశ్మీర్‌లో డీలిమిటేషన్ తర్వాత, అసెంబ్లీలో మొత్తం సీట్లు 114 సీట్లకు పెరిగాయి. వాటిలో 24 సీట్లు పీవోకే పరిధిలోకి వస్తాయి. మిగిలిన 90 సీట్లలో 43 సీట్లు జమ్మూ డివిజన్‌లో, 47 సీట్లు కాశ్మీర్ డివిజన్‌లో ఉన్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో 87 స్థానాలకు పోలింగ్ జరిగింది. పీడీపీకి అత్యధికంగా 28 సీట్లు వచ్చాయి. దీంతో పాటు బీజేపీకి 25, నేషనల్ కాన్ఫరెన్స్‌కు 15, కాంగ్రెస్‌కు 12 సీట్లు వచ్చాయి. మూడు స్థానాలు ఇండిపెండెంట్లకు, 4 ఇతరులకు దక్కాయి. హర్యానాలోని 90 స్థానాలకు ఒకే దశలో ఎన్నికలు నిర్వహించవచ్చు.

# చంద్రబాబుతో టాటా గ్రూప్ ఛైర్మన్ భేటీ

(మొదటి తరువాయి)

రంగాల నిపుణులతో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు కానుంది.. సీఎం చంద్రబాబు ఛైర్మన్‌గా, టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ కో-ఛైర్మన్‌గా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయనున్నారు.. పారిశ్రామికాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై ఈ టాస్క్ ఫోర్స్ పనిచేయనుంది.. ఇక, అమరావతిలో సీఐఐ భాగస్వామ్యంతో స్టేట్ ఆఫ్ సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ సంస్థ ఏర్పాటుకు నిర్ణయం.ఈ సంస్థ ఏర్పాటులో భాగస్వామికానుంది టాటా గ్రూప్. రాష్ట్రంలో పెట్టుబడుల అంశంపై టాటా గ్రూప్ ఛైర్మన్‌తో చర్చలు జరిపారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, స్వర్ణాంధ్రప్రదేశ్- విజన్ 2047 రూపకల్పన అంశాలపై సమావేశంలో చర్చకు వచ్చాయి.. 2047 నాటికి ఏపీని నంబర్ వన్ ప్లేస్‌లో నిలపడమే లక్ష్యంగా చర్చించినట్టుగా తెలుస్తోంది.. ఇక, ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. మేధావులు, పరిశ్రమల ప్రముఖులు సభ్యులుగా స్వర్ణ ఆంధ్రప్రదేశ్ ఏ 2047 ఆర్థికాభివృద్ధి కోసం టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం అన్నారు.. చంద్రశేఖరన్ ఈ టాస్క్‌ఫోర్స్‌కు కో-ఛైర్‌గా ఉంటారని ప్రకటించడానికి నేను సంతోషిస్తున్నాను అన్నారు.. ఎయిర్ ఇండియా, విస్తారాతో ఎయిర్ కనెక్టివిటీని మెరుగుపరచే అంశంపై చంద్రశేఖరన్ తో చర్చించాం. వివిధ రంగాలలో అనేక ఇతర కంపెనీల భాగస్వామ్యం కల్పించే అంశం పైనా చర్చించామని వెల్లడించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

# ఎమ్మెల్సీగా ప్రమాణంచేసిన కోదండరాం, అమీర్ అలీఖాన్

(మొదటి తరువాయి)

పమాణం చేసిన తర్వా త కోదండరామ్ మాట్లాడారు. తాను ఎమ్మెల్సీగా నియామకం కావడంతో ఉద్యమకారులు సంతోషంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ పదవిని అదనపు బాధ్యతగా మాత్రమే భావిస్తున్నట్లు పేర్కొన్నారు. నేను ఎప్పుడూ ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షల మేరకు పనిచేస్తానని ప్రకటించారు. ఈ పదవి చాలామంది బలిదానాలు చేయడంతో వచ్చిందని, వాళ్లను ఎప్పటికీ మరవమని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వీరిద్దరిని గతంలోనే నామినేట్ చేయగా.. ఈ విషయంపై బీఆర్ఎస్ హైకోర్టుకు వెళ్లింది. నియామక గెజిట్‌ను హైకోర్టు కొట్టివేసింది. దీంతో ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే ఈ విషయంపై ప్రభుత్వానికి అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అయితే గవర్నర్ కోటాలో దాసోజు శ్రవణ్ కుమార్, కుర్రా సత్యనారాయణలను ఎమ్మెల్సీగా నియామించాలంటూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సిఫార్సులను అప్పటి గవర్నర్ రద్దు చేసిన సంగతి తెలిసిందే.

తరంగాలు
Tharangalu Daily News Paper

# దేశ నిర్మాణంలో వాజ్‌పేయి కృషి ఎనలేనిది






### -వాజపేయి వర్ధంతి సందర్భంగా రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేసిన బీజేపీ శ్రేణులు

**తరంగాలు/తొర్రూరు:**
దేశ నిర్మాణంలో వాజ్ పేయి చేసిన కృషి ఎనలేనిదని బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ అన్నారు. శుక్రవారం తొర్రూరు పట్టణంలో మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ మాజీ ప్రధాని, భారతరత్న, పద్మవిభూషణ్, ఉత్తమ పార్లమెంటేరియన్, నవ భారత నిర్మాత, వ్యాఖ్యాత, సుకవి, రచయిత, పార్టీలకు అతీతంగా భారతీయుల మనసులు గెలిచిన మహనీయుడు అటల్ బిహారీ వాజపేయి అని,స్వర్ణ చతుర్భుజితో లక్షలాది కిలోమీటర్ల రహదారులకు అంకురార్పణ చేసిన , మహోన్నత వ్యక్తి అని,సర్వ శిక్ష అభియాన్ తో విద్యారంగంలో చెరగని ముద్రవేసిన మహానేత వాజ్ పేయి అని కొనియాడారు.గ్రామాల్లో గ్రామీణ సఢక్ యోజన పథకం కింద దేశంలో అన్ని ప్రాంతాల్లోనూ రోడ్లు రహదారులు నిర్మాణం చేశారని,మన దేశంలో టెలీ కమ్యూనికేషన్ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి ఇంటర్నెట్,సెల్ ఫోన్ ను పరిచయం చేసింది వాజ్ పాయ్ అని తెలిపారు. పోఖ్రాన్ లో అణు పరీక్షలు చేపట్టి భారత శాస్త్రవేత్తలు సత్తాను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి వాజ్ పాయ్ అని, తెలిపారు.బీజేపి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు గా అద్వానీ,జోషి, మోడీ వంటి అనేక మంది నేతలను తయారు చేసిన వాజ్ పాయ్, రాజకీయ భీష్మునిగా అభివర్ణించే వాజపేయి వేలాది మంది ముందు, పార్లమెంటులోనూ కవితాత్మకంగా, జనరంజకంగా, పలు విషయాలు ప్రస్తావిస్తూ ప్రసంగించే వారిని తెలిపారు. బ్రహ్మచారిగా ఉండిపోయిన బీజేపీ కురువృద్ధుడు, మంచి కవిగానూ కీర్తి సంపాదించారని,తన రచనలతో భారతీయుల మనసును గెలిచిన జననేత, ఆజన్మాంతం దేశ సేవకై పరితపించిన వాజపేయి వర్ధంతి సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం రాష్ట్ర, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జ్‌లు మరియు వివిధ మోర్చాల బాధ్యులు, బూత్ కమిటీ అధ్యక్షులు పల్లె కుమార్, సినీ నటుడు కిన్నెర యాదగిరి,పైండ్ల రాజేష్, గడల శేఖర్, కాగు నవీన్,రాయపురం రాజకుమార్, ఛలపతీ రాజ్,నూకల నవీన్, శీలం శ్రీనాథ్, విజయ్ కుమార్,పప్పుశెట్టి సంతోష్,కుమ్మరికుంట్ల శివ, శ్రీనివాస్ చారి, నాగేష్,సాయి, శ్రీనివాస్, భాస్కరా చారి, తదితరులు పాల్గొన్నారు.

## టీ పొడితో లక్ష్మీదేవి చిత్రం

### -అద్భుతంగా చిత్రించి వరలక్ష్మీ వ్రత శుభాకాంక్షలు తెలిపిన రామకోటి రామరాజు




**తరంగాలు /గజ్వేల్**
శ్రావణంలోని వరలక్ష్మీ వ్రతం శుభ సందర్భాన్ని పురస్కరించుకొని టీ పొడిని ఉపయోగించి లక్ష్మీదేవి అపురూప చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి వరలక్ష్మీ వ్రత శుభాకాంక్షలు తెలిపి తన ఆధ్యాత్మిక భక్తిని చాటుకున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అన్నారు. మహిళలందరు కూడ వరలక్ష్మీ వ్రతాలలో పాల్గొని లక్ష్మీదేవి ఆశీస్సులు పొందుతారన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్



**తరంగాలు కుత్బుల్లాపూర్**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా సీఎం పాలన దక్షతకు ఆకర్షితులై దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ వారి సహచరులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కొలను హనుమంత రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పేద ప్రజల కోసం రైతుల కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి,బొంగునూరి శ్రీనివాసరెడ్డి, బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, ఆకుల ప్రేమ్, కుమార్ యాదవ్, శివకుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ దిష్టిబొమ్మ ధగ్ధం చేసిన కాంగ్రెసు నాయకులు




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
తెలంగాణ గవర్నమెంట్ మహిళలకు ఇస్తున్న ఉచిత బస్సు ప్రయాణం పై కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండల కేంద్రంలో శుక్రవారం రోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.మహిళపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు కేటీఆర్ మహిళల ఆగ్రహానికి గురికావలిసీవస్తుంది అని మహిళ నాయకులు అన్నారు. తక్షణమే మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## వరలక్ష్మి వ్రతం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ మాసంలోని శుక్రవారం రోజు వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గుండెగానీ అయిలయ్య గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు పడకపోవడంతో రైతులు అల్లాడుతున్నారని వర్షాలు పడాలని రైతులు సంతోషంగా ఉండాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు.

## గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదినోత్సవం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని ఇమ్మిడి నర్సింహ్మా రెడ్డి లో ఆలేరు తాజా మాజీ శాసన సభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆత్మీయులు, నాయకులతో కలసి శుభాకాంక్షలు తెలిపిన బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్.

## కూరెళ్ళ ప్రాథమిక పాఠశాల విద్యార్థులచే స్వర్ణ భారతం నాటక ప్రదర్శన





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కూరెళ్ళ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు స్వర్ణ భారతం అనే నాటకాన్ని ప్రదర్శించారు. ఈ నాటకంలో జలియన్వాలాబాగ్ సంఘటన గురించి మరియు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు గురించి అదే విధంగా భగత్ సింగ్ ఏ విధంగా ఉరితీసారో అనేది మరియు మన భారతీయ పతాకము గొప్పదనం గురించి ప్రదర్శన చేయడం జరిగింది. ఇందులో చిన్నారులు అద్భుతంగా ప్రదర్శించారని మాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య మాజీ చైర్మన్ గడ్డం అశోక్ మరియు ఎరుకల స్వామి అమ్మ అదర్శ పాఠశాల కమిటీల (ఏఏపీసీ) చైర్మన్లు ఎరుకల రాములమ్మ , భారతమ్మ విద్యార్థులను కొనియాడారు. స్వాతంత్ర పోరాట దృశ్యాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కట్ట రమేష్ విద్యార్థులకు చక్కగా నేర్పి ప్రదర్శించారని అందరూ మెచ్చుకున్నారు .ఇందులో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్ మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సత్తయ్య మరియు హై స్కూల్ ఉపాధ్యాయులు శ్రీను ,జానయ్య , మశ్చగిరి ,వెంకన్న, సురేందర్, వేణు , అంజయ్య , అండాలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేహెచ్ఛ్ఆర్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రహీంఖంపేట గ్రామములో బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు సుధగాని అండమ్మ అనారోగ్యంతో శుక్రవారం రోజు చనిపోవడం జరిగింది.వారి కుటుంబానికి బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ నాయకులు కోప్పుల హరిదీప్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థికసాయం అందించారు. మృతురాలి కుటుంబానికి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు దుంప సుజాత, గ్రామ శాఖ అధ్యక్షులు సుదగాని లింగయ్య,ఉపాధ్యక్షులు ఆవుల మల్లయ్య,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు అంజయ్య,కర్రే అయిలయ్య,నియోజకవర్గ యూత్ కార్యదర్శి బండి నరేష్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి దుంప పరశు రాములు,గ్రామ నాయకులు కర్రే మల్లయ్య పాల్గొని మృతురాలి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీ చేసిన నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సహచర మంత్రివర్యులకు మరియు తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్నకి మా పోతిరెడ్డిపల్లి గ్రామం తరపున పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడమ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగుల ఆనంద్ యాదవ్ నాగుల సత్యనారాయణ యాదవ్ నాగుల రమేష్ యాదవ్ మక్తల వెంకటయ్య మెట్టు అంతిరెడ్డి కడకంచి కుమార్ పాల సెంటర్ చైర్మన్ ఎడమ నర్సిరెడ్డి యావగాని బిక్షం గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొనడం జరిగింది.

## మహిళలపై కేటీఆర్ అభ్యంతరకర వ్యాఖ్యలు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
ఆర్టీసీ బస్సుల్లో మహిళలు బ్రేక్ డాన్సులు, రికార్డింగ్ డాన్సులు వేసుకోవచ్చు అంటూ మహిళల పట్ల అవమానకరంగా మాట్లాడిన కేటీఆర్. మనిషికో బస్సు పెట్టండి ...కుట్లు, అల్లికలు అవసరం అయితే డాన్స్ లు, రికార్డింగ్ డాన్స్ లు కూడా చేసుకుంటరు అంటూ మహిళలను అవమానించే విధంగా మాట్లాడిన కేటీఆర్. కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలను ఖండించిన తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్పర్సన్ బండ్రు శోభారాణి. పేద మహిళలు తమ జీవనోపాధి కోసం చిన్న చిన్న వ్యాపారాలు చేసుకోవడానికి ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వెళ్ళడానికి మహిళలలకు వరప్రదాయిని ఫ్రీ బస్సు. మహిళా శిశు సంక్షేమ శాఖామంత్రి మనందరి ఆడబిడ్డ సీతక్క మాట్లాడిన మాటలను కించపరుస్తూ మాట్లాడడం కేటీఆర్ అహంకారానికి నిదర్శనం. పబ్బులో క్లబ్బులలో తిరుగుతూ డ్యాన్స్ లు చేసే దురంహంకారి కేటీఆర్ కు పేదింటి ఆడబిడ్డలను రికార్డింగ్ డాన్స్ లు చేసుకోండి అంటూ కించపరిచే విధంగా మాట్లాడడం సిగ్గుచేటని, మహిళలు ఫ్రీ బస్సు ఉపయోగిస్తే అంత కండ్లమంట ఎందుకని, మహిళల పట్ల మీకున్న గౌరవం ఇదేనా అంటూ కేటీఆర్ పై తీవ్రంగా మండిపడ్డ బండ్రు శోభారాణి.

## మృతుడు కోల ప్రతాప్

# కుటుంబానికి ఆర్థిక సాయం



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కోల ప్రతాప్ గత కొన్ని రోజులుగా ఆనరోగ్యంతో బాధపడుతూ నిన్న సాయంత్రం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న స్థానిక తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మృతుడు కోల ప్రతాప్ (రెడ్డి) భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపడం జరిగింది. అనంతరం ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య ఆదేశానుసారం తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ వారి కుటుంబానికి 5000-/ రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,పిఎసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కోల లక్ష్మయ్య, మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు ఎద్దు వెంకన్న , శాలివాహన సంఘం అధ్యక్షులు ఎలగందుల సైదులు, నాయకులు జన్నాయికోడే యుగేందర్, పైళ్ల బుచ్చిరెడ్డి, దొంతరబోయిన భాస్కర్, కోరే మల్లేశం, రాచమల్ల జగదీశ్వర్, యాస నర్సిరెడ్డి, సుల్తాన్ పురుషోత్తం, దేవరకొండ రాం, ఎలబోయిన లింగయ్య, ఆలేటి నర్సింహా, జన్నాయికోడె మురళి, చిత్తర్ల అనిల్, తొండల అనిల్, యాస సుబాష్ రెడ్డి,దిగోజు భరత్ , నంగునూరి శివ, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరలక్ష్మి వ్రతం

# నిర్వహించిన కౌన్సిలర్ పడిగెల రేణుక



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ 23వ వార్డు ఇందిరానగర్ లో స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ఆధ్వర్యంలో శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం రోజు వరలక్ష్మీ వ్రతం ఘనంగా నిర్వహించడం జరిగింది. మహిళలందరూ సామూహికంగా వరలక్ష్మీ వ్రతంలో పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాలైన నైవేద్య ప్రసాదాలు పెట్టి మహిళలు అందరూ ఒక్కరికి ఒక్కరు వాయినాలు ఇచ్చుకోవడం జరిగింది. ఈసందర్భంగా కౌన్సిలర్ పడిగెల రేణుక మాట్లాడుతూ మహిళలు దీర్ఘకాలం సుమంగళిగా ఉండేందుకు వరలక్ష్మీ వ్రతం నిర్వహించుకుంటారు. లక్ష్మీదేవి సంపదలనిచ్చే తల్లి, సంపదలంటే కేవలం ధనం మాత్రమేకాదు, ధాన్యసంపద, పశుసంపద,గుణ సంపద,జ్ఞానసంపద,సంతానం, విద్య, ఆరోగ్యం మొదలైనవి ఎన్నో ఉన్నాయి భక్తితో వేడుకుంటే వరాలందించే తల్లి వరలక్ష్మి దేవి ఈవ్రతాన్ని ఆచరించడానికి నియమాకాలు మడులు అవసరం లేదు నిచ్చలమైన భక్తి ఏకాగ్రచిత్తం ఉంటే చాలు. వరలక్ష్మి వ్రతం ఎంతో మంగళకరమైనది. ఈ వ్రతాన్ని చేయడం వల్ల లక్ష్మీదేవి కృపకటాక్షాలు కలిగి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలంటూ ముఖ్యంగా మహిళలు దీర్ఘకాలంగా సుమంగళిగా ఉంటారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో లావణ్య సుజాత అనసూయ మణెమ్మ రమణ లక్ష్మి నాగమణి స్రవంతి హరిత తదితరులు పాల్గొన్నారు.

## గొంగిడి సునీతకు జన్మదిన

## శుభాకాంక్షలు తెలిపిన సోలిపురం అరుణ



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారితోపాటు ఆత్మకూరు(ఎం) తాజామాజీ ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి,మహిళ నాయకులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణ విజేత ఎమ్మార్పీయస్ వ్యవస్థాపక

# అధ్యక్షులు మంద కృష్ణ మాదిగకు ఘన సన్మానం

**-జేసిన నల్ల చంద్ర స్వామి మాదిగ**



తరంగాలు ,ఆలేరు ఆర్సీ:
గత ముప్పై సంవత్సరాలుగా మాదిగ జాతీ, ఎస్సీ ఉపకులాల హక్కుల సాధన కోసం మాదిగ దండోరా (ఎమ్మార్పియస్ ) ఉద్యమాన్ని స్థాపించి అనేక కుల సంఘాలకు దిక్సూచిగా నిలిచి అనేక ఆత్మగౌరవ ఉద్యమాలు నిర్మించి గుండె జబ్బుల వికలాంగుల వృద్ధుల వితంతువుల అనాధల కోసం అనేక మానవీయ పోరాటాలు చేసినా గొప్ప మానవతావాది మాదిగ దండోర ఉద్యమ చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సుప్రీం కోర్టు ద్వారా సాధించిన మాదిగల మహాత్ముడు మానవతావాది ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను హైదరాబాదులోని వారి నివాసం వద్ద ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు యం యస్ పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ ఈ సమాజంలో గత 30 సంవత్సరాలుగా దండోరా ఉద్యమానికి మద్దతు తెలిపి సహాయ సహకారాలు అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని ఎస్సీ లకు రిజర్వేషన్ ఫలాలు అందించుటలో మహనీయుడు డా,, బీఆర్ అంబేద్కర్ రిజర్వేషన్ నాణానికి ఒక వైపు నిలిస్తే మంద కృష్ణ మాదిగ రిజర్వేషన్ లను అందరికి పంచేలా పోరాడి వర్గీకరణ సాధించి రిజర్వేషన్ నాణానికి మరో వైపు చిరస్థాయిగా నిలిచి పోతాడని ఎస్సీ కులాలలో చిట్ట చివరి వారికి కూడా రిజర్వేషన్ ఫలాలు అందేదాక మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ముందుంటామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆత్మకూర్ (ఎం) మండలం నుండి జిల్లా ప్రాతినిత్యం వహిస్తున్న ఎమ్మార్పియాస్ రాష్ట్ర నాయకులు యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,యం యస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలరాజు మాదిగ లతో పాటు జిల్లాలోని యం యస్ పీ, ఎమ్మార్పియస్, యం యస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు,జిల్లా,రాష్ట్ర, జాతీయ నాయకులు దుబ్బ రామకృష్ణ మాదిగ, మంద శంకర్ మాదిగ, ఇటికల దేవేందర్ మాదిగ,బోయ లింగ స్వామి మాదిగ,సందేల శ్రీను మాదిగ, ఇటుకల దేవేందర్ మాదిగ, కొమ్మనా బాల్ నర్సింహ్మా మాదిగ, దుబ్బ దానయ్య మాదిగ,భూడిద జానీ మాదిగ,తంగెడపల్లి భిక్షపతి మాదిగ,కొల్లూరు హరీష్ మాదిగ, ఆకారపు లక్ష్మీ నారాయణ మాదిగ, మీసాల నర్సింహ్మా మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## సర్వర్ పాపన్న జయంతి ఉత్సవాలు


**-పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్**



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ శుక్రవారం రోజు చిక్కడపల్లిలో సర్దార్ సర్వయ్ పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా

## కాంగ్రెస్ కార్యదర్శిగా బానోత్ లక్ష్మీ నియామకం



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ( సెక్రటరీ)గా భువనగిరి మున్సిపాలిటీ ,బంజారా హిల్స్ కాలనీకి చెందిన,బానోత్ లక్ష్మీ బాయికి నియామక పత్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ ఉత్తర్వులు జారీ చేసినారు .లక్ష్మీబాయి బనోత్ మాట్లాడుతూ తను గతంలో పార్టీకి చేసిన సేవలను గుర్తించి తనపై నమ్మకంతో జిల్లా కార్యదర్శి బాధ్యతలు అప్పజెప్పి నియామకానికి సహకరించిన భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి మరియు పార్లమెంట్ ససభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్(టిపిసిసి డెలిగేట్)కి ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ కి ,మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లుకి, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ కళ్య స్వాతి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముహమ్మద్ అబేద్అలి ,ముహమ్మద్ మజ్హర్ , బెండె శ్రీకాంత్ ఓ.బి. సి రాష్ట్ర నాయకులు, యం అచ్చాలు, పట్టణ మహిళా బ్లాక్ అధ్యక్షురాలు చిన్నా బత్తిని స్వరూపారాణి,శ్రీలత , ధర్మారెడ్డి, గుజ్జ రంజిత్ , పట్టణ కౌన్సిలర్లు, జిల్లా నాయకులు,పట్టణ నాయకులు,అందరికీ ధన్యవాదాలు తెలియజేసారు.

## తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతకీ

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీజేయూ జిల్లా కమిటీ



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని ఇమ్మిడి నరసింహారెడ్డి గార్డెన్ లో మాజీ ప్రభుత్వ విప్,మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని టి జే యు జిల్లా అధ్యక్షుడు షానూర్ బాబా ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా షానూర్ బాబా మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఆలేరు నియోజకవర్గ ప్రజలకు సేవలందిస్తూ నియోజకవర్గంలో ఉన్న జర్నలిస్టులు అందరికీ నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికై కృషిచేసిన గొంగిడి దంపతులకు టీజేయు తరుపున ధన్యవాదాలు తెలిపారు. పదవి ఉన్నా లేకపోయినా జర్నలిస్టులకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేయు ఆత్మకూరు(ఎం)మండల అధ్యక్షుడు గడ్డం నాగరాజు, టీజేయు మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్, టీజేయు మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి,టీజేయు మండల గౌరవ సలహాదారుడు గుర్రాల నాగరాజు,టీజేయు మండల ఉపాధ్యక్షుడు షేక్ అజీజ్, టీజేయు మండల కార్యదర్శి పొన్నగాని సతీష్ గౌడ్,టీజేయు మండల కోశాధికారి కట్టెకోల రమేష్ గౌడ్,టీజేయు మండల సహాయ కార్యదర్శి బాలగంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను తనఖి చేసిన కలెక్టర్ గౌతమ్ పొట్రు



తరంగాలు మేడ్చల్-మల్కాజిగిరి
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు క్షుణ్ణంగా తనికీ చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీధి కుక్కల బారిన పడిన బధితులకు సత్వర ట్రీట్మెంట్ చేసి ఏ ప్రాంతం నుండి కుక్క కాటు గురైన వచ్చిన వారో తెలుసుకొని ఆ ప్రాంతం గురించి వివరములు మున్సిపల్ కమిషనర్ కి తెలియజేయడం వలన ఆ ప్రాంతం వీధి కుక్కలకు స్టెరిలైజేషన్ చేయించాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించినారు. ఈ ప్రక్రియ వేగవంతం చేసి వీధి కుక్కలు, కోతులు భారీ నుండి ప్రజలను కాపాడే బాధ్యత మన అందరిదీ కావున వీధి కుక్కలు నుండి రక్షించుకోవడానికి కుక్కకాటుకు గురైనప్పుడు ప్రాథమికంగా తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలలో అవగాహన కల్పించాలని వాతావరణ పరిస్థితులు మారుతున్నందున సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, డయేరియా, టైఫాయిడ్ జ్వరాలు వస్తుంటాయి. వాటర్, ఆహారము కలుషితం కాకుండా, మురుగు నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను ఆదేశించారు.రాపిడ్ టెస్ట్ కిట్ల్ ద్వారా బ్లడ్ శాంపిల్స్ తీసుకొని పరీక్షించి తీవ్రతను బట్టి జ్వర నిర్ధారణ చేసి అత్యవసరమైన వైద్యసాయం అందించాలని, డెంగ్యూ జ్వరము మార్క్ చేసిన ప్రాంతంలో గుర్తించి మున్సిపల్ స్థాయి సిబ్బంది, గ్రామీణ స్థాయి సిబ్బంది ద్వారా దోమల వ్యాప్తి చెందకుండా ప్రతిరోజు ఫాగింగ్ చేయించాలని అధికారులను ఆదేశించినారు. దానికి తగ్గట్టు ఆసుపత్రిలలో కావలసిన మందులు, బెడ్లను, రాపిడ్ టెస్ట్ కిట్స్ ను అదనముగా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు, డెంగ్యూ జ్వరము వ్యాప్తి చెందకుండా ప్రత్యేకమైన వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు తక్షణ వైద్యం అందేటట్లు వైద్య అధికారులను ఆదేశించినారు. ఈ సందర్భముగా సమీకృత సలహా పరీక్ష కేంద్రంను, ఆయుష్ విభాగం, ఫార్మసీ, ల్యాబ్, ఇన్- పేషంట్ /ఔట్-పేషంట్ విభాగాలను పరిశీలించిన పిదప ల్యాబ్లో అవసరమైన ఆధునికమైన టెస్టింగ్ ఎక్విప్మెంట్ లను అందుబాటులో ఉంచుకొని ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయలను అందించాలని తెలిపారు ఈ కార్యక్రమములో రఘునాథ్ స్వామి, జిల్లా వైద్య అధికారి, నాగి రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ కమిషనర్, వైద్య సిబ్బంది, సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత గిరిజనులను అవమానిస్తున్న డీఈవో ను తొలగించాలి

**-కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీస్**
**-జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి**




**తరంగాలు న్యూస్- మహబూబాబాద్**
మహబూబాబాద్ జిల్లా కు విద్యాశాఖ అధికారి వచ్చినప్పటి నుండి ప్రధాన ఉపాధ్యాయులతో. ఉపాధ్యాయునిల తో కార్యాలయ సిబ్బందితో వివాదాస్పదగ వ్యవహరిస్తున్న డీఈవోను తొలగించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులలో ఎక్కడ జరగని తప్పులు మన జిల్లాలోనే జరగటానికి కారణం ఏమిటని ప్రశ్నించారు ఉపాధ్యాయుల సర్వీస్ నిబంధనల పట్ల ఏమాత్రం అవగాహన లేని డీఈవో కనీస బీఈడీ అర్హత కూడా లేకపోవడం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఒక అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేస్తున్న అక్కడ డీఈవోగా పనికిరాదని తీసివేస్తే పైరవీలు చేసుకుని మన జిల్లాకు డీఈవోగా రావడం మన దురదృష్టకరం అని వారన్నారు .ఎస్సీ మహిళా రోస్టర్ ను పాటించకుండా పురుషులకు ఇవ్వడం అది తప్పును సరి చేయాలని చెప్పిన రోస్టర్ లో మహిళా పురుషులను చూడరని ఇదే కరెక్ట్ అని తన మొండిగా వ్యవహరించిన తీరు తరువాత సంఘాలు రాష్ట్రస్థాయిలో వీరిపై కంప్లీట్ ఇస్తే చివరకు మహిళలకు పదోన్నతులు కల్పించడం ఈయన అవగాహన రాయిత్యానికి డీఈవోగా పనికిరాడు అనడానికి నిదర్శనం అన్నారు డీఈవోగా తప్పిదం వల్లనే మాకు 14 రోజులు ఆలస్యంగా ప్రమోషన్ వచ్చిందని ఆ 14 రోజుల సర్వీసును నోషనల్ గా కలపాలని జులై 31న మహిళా ఉపాధ్యాయులు డీఈఓ గారికి అభ్యర్థన చేసుకుంటే ఇప్పటివరకు వీరి అభ్యర్థులను డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కు పంపించకపోవడం ఎస్సీ మహిళలను అవమానించడం చిన్నచూపు చూడడమే అన్నారు ఈ సంఘటన మరవకముందే మిగిలిపోయిన పోస్టులకు తిరిగి పదోన్నతులు కల్పిస్తున్న సందర్భంలో పిఎస్ హెచ్ఎం పదోన్నతులలో బి సౌభాగ్య అనే ఎస్సీ మహిళా ఉపాధ్యాయురాలు సీనియర్ అయినప్పటికీ ఆమెకు ప్రమోషన్ ఇవ్వకుండా వీరికంటే జూనియర్ కు ప్రమోషన్ ఇవ్వడం డబ్బులకు అమ్ముడు పోయాడని అవినీతికి పాల్పడ్డాడని అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి వారన్నారు నేను సీనియర్ నాకు ప్రమోషన్ కల్పించాలని సౌభాగ్య జులై 31న దరఖాస్తు పెట్టుకోవడం ఇప్పటివరకు పట్టించుకోవడంలేదని అన్నారు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలల పిల్లలను నృత్య ప్రదర్శనకు తీసుకువస్తే మీకు సమయం లేదని కంగారుగా వాదిస్తే ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు చాలా కష్టపడి నేర్చుకున్నారని కొంత సమయం ఇవ్వండి అని పై అధికారులను సంప్రదించి పరిమిషన్ తీర్చుకుంటే నన్ను కాదని పై అధికారుల దగ్గరికి వెళ్తారా అని ఒక ఎస్సి ఉపాధ్యాయుని నువ్వు ఎక్కువ చేస్తున్నావు అని బెదిరించడం డి ఈ ఓ గారి బరితెగింపు కు నిదర్శనం దళిత గిరిజనుల ఉపాధ్యాయులపై అవమానించడం బెదిరించడం కులవిక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ తీవ్రంగా ఖండిస్తుంది. లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలకు చేపడతామని హెచ్చరించారు కార్యక్రమంలో మహేందర్ ఎల్లయ్య వెంకట్రాములు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు శిక్షణ సర్టిఫికెట్ పంపిణీ



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో మదర్ ఎడ్యుకేషన్ మరియు రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టు మిషన్ శిక్షణ సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఛైర్పర్సన్ బండ్రు శోభారాణి మరియు ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు పట్టణ అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.

# దుగ్యాల సేవలు చిరస్మరణీయం

**-ఘనంగా దుగ్యాల శ్రీనివాసరావు 60వ జయంతి వేడుకలు**



**తరంగాలు/తొర్రూర్:**
చెన్నూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ దుగ్యాల శ్రీనివాసరావు, 60వ జయంతి వేడుకలను స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని శ్రీనివాసరావు అనుచరుడైన వెల్తురు మల్లేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి ఈ ప్రాంత ప్రజలకు దుగ్యాల చేసిన సేవలు, చిరస్మరణీయం అన్నారు. చెన్నూరు శాసనసభ్యులుగా ఈ ప్రాంత ప్రజలకు, ఎన్నో సేవలు చేశాడని, నియోజకవర్గ అభివృద్ధికి, కర్తవ్యా దీక్షతో పని చేయడం జరిగిందన్నారు. ఆయన అకాల మృతి కారణంగా, ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ ఓ గొప్ప నాయకున్ని కోల్పోవడం, బాధాకరమన్నారు. శ్రీనివాస రావు లాంటి నాయకుడు ఇక లేడు ఇక రాడు అన్నారు. ఆయన ఎమ్మెల్యేగా ఈ ప్రాంతంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసి కాంగ్రెస్ పార్టీలోనే అనేకమంది నాయకులను కార్యకర్తలను, తయారుచేసిన ఘనత దుగ్యాలకే దక్కుతుందన్నారు. ఆయన అనుచరులుగా మమ్ములను పార్టీ కార్యక్రమాల్లో ముందు కు నడిపించిన శ్రీనివాసరావు ఆశయాలను చివరి వరకు కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

# ఉత్తమ సోషల్ వర్కర్ అవార్డు అందుకున్న డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



**తరంగాలు /హన్మకొండ :**
78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణను గుర్తించి రాష్ట్ర మంత్రి కొండ సురేఖ,కలెక్టర్ ప్రావీణ్య ఐఏఎస్ , అశ్విని ఐఏఎస్,అంబరీష్ ఐపీఎస్ చేతుల మీదుగా ఉత్తమ సోషల్ వర్కర్ అవార్డును డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అందుకున్నారు.రామకృష్ణ చేసినటువంటి పేదవారికి ఉచిత వైద్యం,విద్య లో తొడ్పాటు,కరోనా సమయంలో పేదవారిని చేరదీయడం అదేవిధంగా రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ను ఏర్పాటు చేసి బడుగు,బలహీన వర్గాలకు అనునిత్యం సేవలందిస్తూ 25 సంవత్సరాల నుండి పేదలకి ఉచిత వైద్యం అందిస్తూ..ప్రజలకు సేవ చేస్తూ... అనాధలని ఆదుకుంటూ...ప్రజలకు అనునిత్యం చేరువలో ఉండి వారి సమస్యల తీర్చే వ్యక్తిగా పేదల పెన్నిధిగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా ప్రభుత్వం పేదలకు అందాల్సిన పథకాలు వారికి చేరే విధంగా పేద,బడుగు, బలహీన వర్గాలకు సలహాలు సూచనలతో, ప్రజలకు ఏ కష్టం వచ్చిన కుటుంబ సభ్యునిగా రామకృష్ణ సుపరిచితుడిగా పేదల గుండెల్లో నిలిచి వున్నాడు.ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి బెస్ట్ సోషల్ వర్కర్ ఇచ్చినందుకు చాలా సంతోషం తో పాటు రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జిల్లా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,ఇతర మంత్రులు, ఎమ్మెల్యే ల సహకారం తో ఇంకా ఎక్కువ బాధ్యతతో పేద ప్రజల కోసం సేవ చేస్తానని అన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ జయంతి గోడ పత్రిక ఆవిష్కరణ



**తరంగాలు /చెన్నారావు పేట:**
దళిత,బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ఉత్సవం గోడ పత్రిక ను చెన్నారావు పేట మండల కేంద్రం లో ఆవిష్కరించారు.శుక్రవారం మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అధ్యక్షతన జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై గోడపత్రికల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమరవేణి నర్సాగౌడ్ మాట్లాడుతూ ఈ నెల 18 నుండి 25 వరకు జిల్లా వ్యాప్తంగా సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ గౌడ్ జయంతి ఎస్సి, ఎస్టీ, మైనారిటీలను కలుపుకొని నివాళు లు అర్పించాలన్నారు. బహుజన కులాలు ఐకమత్యంగా ఉద్యమిస్తే రాజ్యాధికారం సాధ్యమని చాటి చెప్పిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. 17 వ శతాబ్దం లోనే పోరు విత్తనాలు చల్లిన బహుజన సింహం సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. ఆగష్టు 18 న ఆ వీరుని జయంతి సందర్భంగా శ్రామిక కులకు స్ఫూర్తినిచ్చే విదంగా నివాళులు అర్పించాలని వివరించారు.ఈ నెల 25 న నర్సంపేట పట్టణం లోని పాపన్న సెంటర్ లోని పాపన్న గౌడ్ విగ్రహం వద్ద ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. డివిజన్ లోని 6 మండలాలకు చెందిన గీత కార్మికులు, గౌడ ఆఫిషల్స్, ప్రాపషనల్స్, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నర్సాగౌడ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ సెక్రటరీ జనరల్ రాగుల సిద్ది రాములు గౌడ్, కొండాపురం బాలరాజు గౌడ్, బాలాగోని సురేష్ గౌడ్, ముత్యం నర్సింహులు గౌడ్, ఏవి బాలేషం గౌడ్, పశ్చిమడ్ల స్వామి గౌడ్, మంద రామారావు గౌడ్, కొండగొని రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి సీతక్క పై కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు

**-కేటీఆర్ పై మండిపడ్డ ఎంపీ రఘురాం రెడ్డి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా :**
తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ రాష్ట్ర మంత్రి సీతక్క పై చేసిన అనుచిత వ్యాఖ్యలను స్పందిస్తూ ఎంపీ రఘురాం రెడ్డి సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జరిగిన విలేకరుల సమావేశం లో ఖండిస్తూ మండిపడ్డారు. ఆడపడుచులను అనే మాటలు కావని, మీ పార్టీలో ఆడపడుచులను ఇలాగే గౌరవిస్తారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్,రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు,ఈ కార్యక్రమం లో పట్టణ కౌన్సిలర్స్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కూసుమంచిలో ఎస్ఆర్ఎస్పీ కాలువ పెండింగ్ పనులను పరిశీలించిన

**-కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి**



**తరంగాలు/పాలేరు ఆర్సి:-**
కుసుమంచి మండలం పరిధిలోని గంగబండతండ పంచాయతీ శివారు రావిచెట్టుతండా సమీపంలో ఎస్ఆర్ఎస్పీ కాలువ పెండింగ్ పనులు జరుగుతున్నాయి. కాలువ పెండింగ్ పనులు పూర్తి చేయాలని సమీప రైతుల కోరిక మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తక్షణమే స్పందించి సంబంధిత ఇరిగేషన్ అధికారులను ఆదేశించి త్వరగా పనులను పూర్తి చేయాలని సూచించారు. దీంతో పనులు ముమ్మరంగా జరుగుతుండగా ఆ పనులను కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం కూసుమంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడిన శ్రీనివాస్ రెడ్డి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని మంత్రి పొంగులేటి గారిపై పెట్టుకున్న రైతుల నమ్మకాన్ని నిలబెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొళ్ళంపల్లి సుధాకర్ రెడ్డ, పెండ్ర అంజయ్య చాట్ల పరుశురామ్ అర్వపల్లి జనార్ధన్ మాజీ ఎంపీపీ యడవల్లి ముత్తయ్య బొమ్మగాని వెంకటేశ్వర్లు భిక్షం నాయక్ తదితరుల పాల్గొన్నారు

# హైకోర్టు జడ్జిని కలిసిన జిల్లా కలెక్టర్

**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి కే. శరత్ ను సారపాక ఐటీసీ గెస్ట్ హౌస్ లో శుక్రవారం వారం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మర్యాద పూర్వకంగా కలిశారు.

# యువకుడి ప్రాణం కాపాడిన ఇంతే జార్గంజ్ పోలీసులు

**-ఏ సమస్య ఉన్న వెంటనే డయల్ 100 కి ఫోన్ చేయండి**
**-వెంటనే స్పందించి మీ సమస్యను పరిష్కరిస్తాం**
**-సీఐ మచ్చ శివకుమార్**





**తరంగాలు /వరంగల్ క్రైమ్ :** ఎవరైనా ఎమర్జెన్సీ ఏ సమస్య ఉన్న వెంటనే డయల్ 100 కి ఫోన్ చేస్తే వెంటనే మా పోలీసులు, బ్లూ కోర్స్ పెట్రో కార్, ఇంటర్సెప్టార్ అందుబాటులో ఉండి వెంటనే స్పందించి మీ సమస్యను పరిష్కరిస్తామని ఇంతే జార్గంజ్ సీఐ మచ్చ శివకుమార్ అన్నారు.కాకతీయ యూనివర్సిటీలో ఎమ్మెల్సీ సెకండ్ ఇయర్ చదువుతున్న గుగులోత్ బ్రహ్మం 20 సంవత్సరాలు తనకు బతకడం ఇష్టం లేదని తను చనిపోతున్నానని వరంగల్ రైల్వే స్టేషన్లో ఉండి తన బాబాయ్ గుగులోతు లాలుకు ఫోన్ చేసి చెప్పాడు.వెంటనే గూగులోతు లాలు నక్కగూడెం తండా, చింతాపాలెం మండలం , సూర్యాపేట జిల్లా నుండి ఇంతే జార్గంజ్ పోలీసులకి డయల్ 100 కాల్ చేసి విషయాన్ని తెలియపరిచారు. వెంటనే స్పందించిన సీఐ మచ్చ శివకుమార్, బ్లూ కోల్ట్ సిబ్బంది కుమార్ రైల్వే స్టేషన్ కి వెళ్లి ఆ అబ్బాయిని పట్టుకొని కౌన్సిలింగ్ ఇచ్చి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చారు.అనంతరం బ్రహ్మం కుటుంబ సభ్యులకు సమాచారం అందించి పోలీస్ స్టేషన్లో వారి కుటుంబ సభ్యులకు యువకుడిని అప్పగించారు. ఈ సందర్భంగా యువకుడి తల్లిదండ్రులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆడపడుచులకు కేటీఆర్ క్షమాపణ చెప్పాలి

**-గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** మహిళలు ఆర్టీసీ బస్సుల్లో బ్రేక్ డాన్సులు, రికార్డింగ్ డాన్స్, చేసుకోవచ్చని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు జుగుప్సాకరంగా ఉన్నాయని రాష్ట్ర గిడ్డంగులు సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మండిపడ్డారు.ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనంచేశారు.ఈ కార్యక్రమంలో గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కేటీఆర్ వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కేటిఆర్ తక్షణమే మహిళలకు బహిరంగ క్షమపణ చెప్పాలని డిమాండ్ చేశారు..ఆడవాళ్లు బస్సుల్లో కుట్లు,అల్లికలు, చేసుకుంటే తప్పేంటి, సమయం వృధా చేయకుండా పనిచేసుకోవడం తప్పా అని ప్రశ్నించారు.కేటీఆర్ పై కేంద్ర, రాష్ట్ర మహిళా కమిషన్లు కేసు నమోదు చేయాలని కోరారు. కేటీఆర్ అహంకారంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోండి గతంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మీకు బుద్ధి చెప్పిన మీకు బుద్ధి రావట్లేదు రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ ఎన్నికల్లో ప్రజలు మీకు బుద్ధి చెప్తారు. ఇప్పటికైనా మీ అహంకారమైన మాటలు మానుకోని మహిళలకు బహిరంగ క్షమపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కు సన్మానం



**తరంగాలు ప్రతినిధి /వరంగల్ :** హైదరాబాద్ లోని చిక్కడపల్లి కల్లు కాంపౌండ్ ఎదురుగా బాలగోని బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం దళిత బహుజన విప్లవ వీరుడు, స్వయం పరిపాలకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతి ఉత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో బాలగోని బాలరాజు గౌడ్, అయిలి వెంకన్న గౌడ్,ఎలికట్టి విజయ్ కుమార్ లు బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి ఉత్సవ సభ కార్యక్రమంలో బీసీ సంఘం గౌడ కుల సంఘ నాయకులతో పాటు బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీనామా ఎప్పుడు చేస్తున్నావు హరీష్ రావు

**-కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందడి అశోక్ రెడ్డి**



**తరంగాలు/తొర్రూర్** కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేయరు, చేయలేరు అన్నావు దొంగ హామీ అన్నావు రుణమాఫీ చేసినట్లయితే రాజీనామా చేస్తాను అన్నావు. రాజీనామా ఎప్పుడు చేస్తున్నావు అని కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందాడి అశోక్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున విలేకరుల సమావేశం లో అశోక్ రెడ్డి మీడియాతోమాట్లాడుతూ.. తెలంగాణ రైతన్నలకు ఏకకాలంలో రెండు లక్షల వరకు రుణమాఫీ జరిగింది మీరు చేసినట్లు లక్ష రూపాయలు 4 సంవత్సరలు కాదు. 2 లక్షల రూపాయలు ప్రకటించిన విధంగా ఆగస్టు 15 లోపు చేస్తాను అనీ చెప్పారు చేసి చూపించారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ... మాట నిలబెట్టుకుంటుంది. అలాగే గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్ రాజశేఖరరెడ్డి రైతులకు రుణమాఫీ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకుంది ప్రస్తుతం తెలంగాణలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతుల అభివృద్ధి దేయంగా రైతు రుణమాఫీ ఏకకాలంలో చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. ప్రతి గ్రామంలో రాష్టం మొత్తం రైతన్నలు పండుగ చేసుకుంటున్న తరుణం. రైతన్నల సంతోషానికి అవధులు లేవు. ఆనాడైనా ఈనాడైనా రైతుల పాలిట నిలబడ్డది కాంగ్రెస్ ప్రభుత్వం... కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంతకాలం రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కంటికి రెప్పలా కాపాడుతూ.... రైతుల పాలిట నిలబడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వంఅని అన్నారు. రైతుల అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకొని ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. గత ప్రభుత్వం అనేక అప్పులు చేసి లోటు బడ్జెట్ తో అప్పజెప్పిన తరుణంలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపు అష్ట కష్టాలు పడి రైతన్న కోసం, రైతన్నకి ఇచ్చిన మాట కోసం, రైతు అభివృద్ధి కోసం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఏదైతే చెప్పిందో అది కచ్చితంగా చేసి చూపిస్తుంది. మీరు చెప్పిన దొంగ హామీల లగా కాదని కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే కచ్చితంగా చేసి తీరుతుందని ప్రజలందరికీ తెలుసు అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన హరీష్ రావు కాంగ్రెస్ పార్టీ రైతులకు రుణమాఫీ చెయ్యదు అని రుణమాఫీ చేస్తే తన పదవికి రాజీనామా చేస్తానన్నావు కదా.. మీ రాజీనామా కొరకు తెలంగాణ రైతులు ప్రజలు ఎదురు చూస్తున్నారని ఎద్దేవా చేశారు. మాట నిలబెట్టుకొని ప్రజల దృష్టిలో కనీస విలువలు కాపాడుకోవాలని అన్నారు.

# ప్రాధమిక బేసిక్ పోలీసింగ్ కు ప్రాధాన్యతనివ్వండి

**-ఫిర్యాదుదారులు పోలీస్ స్టేషన్ కు వెళ్తే ప్రశాంతమైన వాతావరణం కనిపించాలి**
**-ప్రజల భద్రత తో పాటు మన భద్రత కూడా చాలా ముఖ్యం**
**-జిల్లా పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మల్టిజోన్1 ఐజీపి చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్**






**తరంగాలు- మహబూబాబాద్** శుక్రవారం మహబూబాబాద్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో మల్టీ జోన్-1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా సమావేశానికి విచ్చేసిన ఐజిపీ కి జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్ లొ సాయుధ బలగలా గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కాన్ఫరెన్స్ హాల్ లొ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసుల పనితీరును మరియు నిషేధిత మావోయిస్టుల కదలికల పట్ల ప్రస్తుత స్థితిగతులను జిల్లా శాంతిభద్రతల యొక్క స్థితిగతులను ఎస్పీ కి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ,వారి కదలికలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మావోయిస్టు సరిహద్దు ప్రాంతాల్లో వారు ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా వారిని నివారించాలని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నూతన చట్టలపై అందరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పెండింగ్ కేసులను త్వరతగతిలొ పూర్తి చేయాలి, కన్విక్షన్ రేట్ ను పెంచాలని అన్నారు.గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టడంలో జిల్లా పోలీసులు పనిచేయాలని అన్నారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,5S అమల్లో భాగంగా పోలీస్ స్టేషన్లోని రికార్డులను,ఫైళ్లను ఒక క్రమపద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పరిధిలోని ప్రతీ ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొనే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు నిత్యం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ అప్రమత్తం చేయాలని తెలియజేసారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి రావు, ఏ.ఆర్ డిఎస్పీలు శ్రీనివాస్, విజయ్ ప్రతాప్, మరియు సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దు

**-ఖమ్మం వన్ టౌన్ ఎస్ఐ ఉదయ్ కుమార్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** యువత మత్తు పదార్థాలకి బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఖమ్మం వన్ టౌన్ ఎస్ ఐ ఉదయ్ కుమార్, టి జి ఏ ఎన్ బి ఇన్స్పెక్టర్ రాము అన్నారు.మత్తు పదార్థాల వాడకం వల్ల ఎదురయ్యే అనర్థాలపై యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం వన్ టౌన్ పోలీసులు నగరంలోని ఏ ఎస్ ఆర్ జూనియర్ కాలేజ్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా కళాశాలల్లో సదస్సులు,సెమినార్లు నిర్వహించి యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్లు మాట్లాడుతూ...యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, మత్తు అనే మహమ్మారి నుంచి కాపాడేందుకు భాగస్వాములు కావాలని అన్నారు. డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం అన్నింటికంటే భయంకరమైన వ్యాధని అది చాప కింద నీరులా వ్యాపి చెందకుండా ముందస్తు అప్రమత్తం చాల కీలకమైనది అన్నారు. మాదక ద్రవ్యాల మహమ్మారని అరికట్టడానికి పోలీసులు, విద్యాసంస్థల యాజమాన్యాలు సంయుక్తంగా చర్యలు చేపట్టాలని అన్నారు. దీనివల్ల సత్ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే మాదక ద్రవ్యాల సరఫరా,వినియోగాన్ని సమూలంగా నిర్మూలించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# కందుకూరి రజినీకాంత్ ఆధ్వర్యంలో కే టి ఆర్ దిష్టి బొమ్మ దహనం



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్ నాగరాజు,56 వ డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్ ఆదేశాల మేరకు టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్, 56 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ కార్పొరేటర్,అడ్వకేట్ కందుకూరి రజినీకాంత్ ఆధ్వర్యంలో కే టి ఆర్ దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కందుకూరి రజినీకాంత్ మాట్లాడుతూ...మనందరి జీవితంలో ఓ అమ్మగా,అక్కగా, చెల్లిగా,భార్యగా,కూతురిగా తోడు ఉంటూ.. మనం వేసే ప్రతి అడుగుకు అండగా వుంటున్నారు,మహిళలు మన చుట్టూ ఉన్న ఆడవారిని మరింత ప్రోత్సాహించాలి.మహిళా సాధికారతకు కృషి చేయాల్సింది పోయి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు వరంగా మారితే, దాని ని ఓర్చుకోలేని తెరాస నాయకులు,మాజీ మంత్రి కేటర్ మహిళలను ఉద్దేశించి బ్రేకడాన్స్ లు,రికార్డింగ్ డాన్స్ లు బస్సులల్లో వేసుకోమని విమర్శించడం మహిళా లోకాన్ని అవమానించిన కే టి ఆర్ వెంటనే కసమాపణ చెప్పాలని కే టి ఆర్ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో టీపీసీసీ సెక్రటరీ కందుకూరి పూర్ణచందర్,ఓబీసీ జిల్లా కో ఆర్డినేటర్ బొమ్మ చంద్రమౌళి గౌడ్, 56 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీరం రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కందుకూరి మహేందర్,గిన్నారపు రాజు, ఇమ్మడి అశోక్ బాబు,కందుకూరి ప్రవీణ్, యూత్ నాయకులు పవన్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రై డే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలి





**-రాష్ట్ర వైద్య,ఆరోగ్య,కుటుంబ సంక్షేమ,కమిషనర్ ఆర్ వి.కర్ణన్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

డ్రై డే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమీషనర్ ఆర్.వి. కర్ణన్ అన్నారు. శుక్రవారం కమీషనర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి అధికారులతో సీజనల్ వ్యాధులు,డెంగ్యూ నియంత్రణ, వైద్య ఆరోగ్య శాఖ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్య,కుటుంబ సంక్షేమ కమీషనర్ మాట్లాడుతూ,జిల్లాలోని పలు ప్రాంతాల్లో పట్టణ ప్రాంతాలతోపాటు, గ్రామీణ ప్రాంతాల్లోను డెంగ్యూ కేసులు నమోదు అవుతున్నాయని, డెంగ్యూ నియంత్రణ పై వైద్య ఆరోగ్య శాఖతోపాటు స్థానిక సంస్థలు చర్యలు తీసుకోవాలని అన్నారు. డ్రై డే కార్యక్రమాల వల్ల దోమల వృద్ధిని అరికట్ట వచ్చన్నారు. పరీక్షలు పెంచాలని, పాజిటివ్ వచ్చినచో, సంబంధికులు, చుట్టుప్రక్కల నమూనాలు సేకరించడం, నియంత్రణ చర్యలు చేపట్టడం చేయాలన్నారు. ఫీవర్ సర్వే రెగ్యులర్ గా చేయాలన్నారు. సంబంధిత శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటుచేసి, గ్రామాల్లో, వార్డుల్లో ఇంటింటికి తిరగడం, ప్రజల్లో అవగాహన కల్పించడం చేయాలన్నారు. నీరు నిల్వ లేకుండా చూడడం, యాంటీ లార్వా ఆపరేషన్ చేపట్టడం చేయాలన్నారు. వచ్చే 2-3 నెలలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో డెంగ్యూ తో బాధపడేవారికి ఒక ప్రత్యేక వార్డు ఏర్పాటుచేసి, చికిత్స అందించాలన్నారు. వార్డులో 24 గంటలు వైద్యాధికారి అందుబాటులో ఉండి, ప్రత్యేక శ్రద్ధ తీసుకొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సేకరించే నమూనాలు టి హబ్ కు, ప్రయివేట్ ఆసుపత్రుల నమూనాలు ఐడిఎస్పి ల్యాబ్ లకు పరీక్షలు చేయించాలని అన్నారు. ప్లేట్లెట్ కౌంట్ పై ప్రజల్లో భయం పోగొట్టి తగు చికిత్స అందించాలని అన్నారు. ప్లేట్లెట్, బ్లడ్ సరిపోవునంతగా అందుబాటులో ఉండేట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో శానిటేషన్ పై దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు. కావాల్సిన మందులకు ఇండెట్ పంపాలన్నారు. మంజూరు పోస్టులు భర్తీ చేయాలన్నారు. అంతకుముందు కమీషనర్ కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో రెఫరల్, అంబులెన్స్, డెలివరీ రిజిష్టర్లను తనిఖీ చేశారు. ఇడిడి లు వివరాలు అడిగి, రెగ్యులర్ గా పర్యవేక్షణ చేస్తున్నారా అడిగారు. ల్యాబరేటరీ పరీక్షల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయుష్ ఓపి రోజువారి ఎంతమంది వస్తున్నది అడిగి తెలుసుకున్నారు. డెలివరీలు పెంచాలని, గర్భిణులకు రెగ్యులర్ చెకప్ అయ్యేలా చూడాలని, మెరుగైన సేవలు అందించి నమ్మకం పెంచాలని అన్నారు. వైద్య శిబిరాలు ఏర్పాటుచేయాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకై పారిశుద్ధ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు.జిల్లా ప్రధాన ఆసుపత్రిని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమీషనర్ జిల్లా కలెక్టర్ తో కలిసి తనిఖీ చేశారు.రేడియాలజీ కేంద్రాన్ని పరిశీలించి, ఎంతమంది టెక్నీషియన్లు ఉన్నది, ఎన్ని పరీక్షలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. మామోగ్రఫి చేపడుతున్నది, ఎన్ని కేసులు చేసింది అడిగారు. పరీక్షల రిజిష్టర్ పరిశీలించారు. టీ హబ్ కేంద్రాన్ని పరిశీలించారు. డెంగ్యూ పరీక్షల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి రోజువారి వస్తున్న పరీక్షల శాంపిల్స్, ఏ ఏ పరీక్షలకు ఎక్కువగా శాంపిల్స్ వస్తున్నది, టి హబ్ లో ఎన్ని రకాల పరీక్షలు చేపడుతున్నది, ఎంత వ్యవధిలో పరీక్షా ఫలితాలు అందజేస్తున్నది వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం దానవాయిగూడెం లో క్షేత్ర స్థాయిలో పర్యటించి డ్రై డే కార్యాచరణ చేపట్టారు. ఇంటింటికి వెళ్లి, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ, దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలని, నీటి నిల్వలో దోమలు వృద్ధి చెందుతాయని, నీటి నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు రాకుండా స్థానిక సంస్థలు చర్యలు చేపట్టాలని, వ్యాధులు వచ్చిన చోట వెంటనే చికిత్స అందించి, వ్యాపించకుండా వైద్య, ఆరోగ్య శాఖ చర్యలు తీసుకోవాలని కమీషనర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం జిల్లాలో డ్రై డే ను పటిష్టంగా చేపడుతున్నట్లు తెలిపారు. స్లమ్ ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడం, వైద్య శిబిరాలు నిర్వహించడం చేయాలన్నారు. ప్రజల్లో సీజనల్ వ్యాధులపై అవగాహనకు విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. మాలతి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, డిటీసీఓ డా. సుబ్బారావు, ఇంచార్జ్ జెడ్పి సిఇఓ నాగలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. సైదులు, డా. సీతారాం, ప్రోగ్రామ్ అధికారులు డా. చందు నాయక్, డా. రామకృష్ణ, మెడికల్ సూపరింటెండెంట్ డా.కిరణ్ కుమార్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డా.కిరణ్ కుమార్, ఆర్ఎంఓ డా. రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే అలైన్ మెంట్ మార్పు కోరుతూ ఎంపీ రఘురాం రెడ్డికి వినతి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:**

కొత్తగా మంజూరైన డోర్నకల్-మిర్యాలగూడ రైల్వే లేన్ అలైన్ మెంట్ మార్పునకు కృషి చేయాలని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డికి ఆయా మండలాల రైతుల తరఫున ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి, కూసుమంచి, తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్ మండలాల్లో ఈ రైల్వే లేన్ రానుందని.. విలువైన వ్యవసాయ భూములకు నష్టం వాటిల్లుతోందని తెలిపారు. రైతులకు మేలు జరిగేలా అలైన్ మెంట్ మార్చాలని కోరారు. సమస్యను పూర్తిగా విన్న ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. తప్పకుండా రైల్వే జీఎం, కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్తానని అభయమిచ్చారు.ఈ కార్యక్రమం లో తిరుమలాయపాలెం కాంగ్రెస్ మండల అధ్యక్షులు బెల్లం శ్రీను, నాయకులు కొప్పుల చంద్రశేఖర్, సాదిక్, పోట్ల యోగేందర్, ఉప్పల్ రావు, పుచ్చకాయల సుధాకర్, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం లో ద్విచక్ర వాహనంపై పర్యటించిన మంత్రి తుమ్మల



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు త్రీ టౌన్ ప్రాంతంలో ద్విచక్ర వాహనంపై మున్సిపల్ కమిషనర్, నగర మేయర్ తో కలిసి పర్యటించారు. ప్రజల దగ్గర పలు సమస్యలు తెలుసుకుని తగు సూచనలు జారీ చేసి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం ఖమ్మం మార్కెట్ ఏరియా ప్రకాష్ నగర్ లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు.దంసలాపురం ఎగ్జిట్ పాయింట్ దగ్గరికి వెళ్లి ఎగ్జిట్ పనులను పరిశీలించి త్రీ టౌన్ ప్రాంతానికి కలిపే రోడ్డుని డబల్ రోడ్డు ఏర్పాటునీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ ఆగస్త్య, నగర మేయర్ పూనకొల్లు నీరజ,సాధు రమేష్ రెడ్డి,కమర్తపు మురళి, తిలక్,తల్లాడ రమేష్, ఆళ్ల అంజిరెడ్డి, కొప్పెర ఉపేందర్, గజ్జల వెంకన్న,వల్లపు ఉపేందర్, ఖాదర్ బాబా,మందడపు బ్రహ్మారెడ్డి,తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కే టి ఆర్ బహిరంగ క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలి

**-ప్రజలు అధికారాన్ని దూరం చేసినా బిఆర్ఎస్ నాయకులకు అహంకారం తగ్గలేదు**

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

కెటిఆర్ ట్విట్టర్,ప్రెస్ మీట్ లో మహిళలకు క్షమాపణ చెప్పినంత మాత్రాన ప్రాయశ్చిత్తం కాదని,కెటిఆర్ తెలంగాణ మహిళా సమాజం ముందుకు వచ్చి బహిరంగంగా క్షమాపణ చెప్పి తీరాల్సిందేనని,బ్రేక్ డ్యాన్సులకు అలవాటుపడినొల్లె ఈ రకమైన వ్యాఖ్యలు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేసిన కొండా సురేఖ రైతాంగం పై బిఆర్ఎస్ నాయకులది కపట ప్రేమ అని,కార్యకర్త నుంచి ముఖ్యమంత్రిగా స్వయంకృషితో ఎదిగిన గొప్ప నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అని బిఆర్ఎస్ పార్టీ మీటింగ్ లో మహిళలు బ్రేక్ డ్యాన్సులు,రికార్డింగ్ డ్యాన్సులు చేసుకోవచ్చంటూ కెటిఆర్ చేసిన వ్యాఖ్యలకు తీవ్రంగా స్పందించిన మంత్రి కొండా సురేఖ తెలంగాణ మహిళలను నోటికొచ్చినట్లు దుర్భాషలాడి యథాలాపంగా చేసిన వ్యాఖ్యలంటూ విచారం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేసి, ప్రెస్ మీట్ లో విచారం వ్యక్తం చేసినంత మాత్రాన తెలంగాణ మహిళా సమాజం ఆ వ్యాఖ్యలను మరిచిపోదని అటవీ, పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకాన్ని ఉద్దేశించి నిన్న పార్టీ మీటింగ్ లో తెలంగాణ మహిళలను బ్రేక్ డ్యాన్సులు, రికార్డింగ్ డ్యాన్సులు చేసుకొమ్మని బిఆర్ఎస్ నాయకుడు కెటిఆర్ చేసిన వ్యాఖ్యల పై మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కెటిఆర్ వ్యాఖ్యల పై తెలంగాణ వ్యాప్తంగా మహిళలు బాధతో పాటు తీవ్ర



నిరసన వ్యక్తం చేస్తున్నారన్నారు.పార్టీనేతల ముందు బహిరంగంగా చేసిన వ్యాఖ్యలకు బహిరంగంగానే మీడియాముఖంగా క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలని మంత్రి సురేఖ డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ నిరంకుశ విధానాలతో విసిగి వేసారిన ప్రజలు అధికారాన్ని దూరం చేసినా బిఆర్ఎస్ నాయకులకు అహంకారం తగ్గలేదని అన్నారు.మహిళల అవసరాలను దృష్టిలో పెట్టుకొని తెచ్చిన ఉచిత ప్రయాణ పథకం పట్ల బిఆర్ఎస్ నాయకులు చిన్నచూపు చూస్తున్నారని మంత్రి సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పథకాన్ని మహిళలు వైద్యారోగ్య సదుపాయలు,ఇతర అవసరాల కోసం వాడుకుంటూ ఎంతో నిబ్బరంగా ఉంటున్నారని అన్నారు. క్లబ్బుల్లో,పబ్బుల్లో బ్రేక్ డ్యాన్సులు చేసిన చరిత్ర నీకుండవచ్చు గానీ, మహిళా సమాజాన్ని నోటికొచ్చినట్లు మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని మంత్రి సురేఖ హెచ్చరించారు. రైతుల పై బిఆర్ఎస్ ఒలకబోస్తున్న ప్రేమ దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని మంత్రి సురేఖ విమర్శించారు. పదేళ్ళ పాలనలో మీరు రైతాంగానికి చేసింది ఏమీ లేదని మంత్రి అన్నారు.రుణమాఫీ,పంట నష్ట పరిహారాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేసి బిఆర్ఎస్ పార్టీ రైతులను మోసం చేసిందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీ అమలు చేసి చూపించిందని మంత్రి స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అసెంబ్లీలో మహిళలను అవమానించారని బిఆర్ఎస్ చేసిన కుట్ర వికటించిందని మంత్రి సురేఖ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అహరహం శ్రమించి,బిఆర్ఎస్ కుట్రలను ఛేదించి కార్యకర్త నుంచి ముఖ్యమంత్రిగా ఎదిగాడని అన్నారు. అయ్య పేరు చెప్పుకుని రాజకీయాల్లోకి రాలేదని అన్నారు. సోనియా గాంధీ,రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల నేతృత్వంలో రాష్ట్రమంతా తిరిగి కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు తీసుకొచ్చి ఒంటిచేత్తో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీకి ఏమాత్రం లేదని మంత్రి సురేఖ తేల్చి చెప్పారు.

# గ్రామ గ్రామాన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి జరపాలి

**-జయంతి రోజును సెలవు దినంగా ప్రకటించాలి**

**-వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

ఆగస్టు 18వ తేది రోజున సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని రాష్ట్రము లోని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ రాష్ట్ర ఉత్సవ కమిటీ కన్వీనర్,వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ 350 సం. క్రితమే నిజాం నిరంకుశ పాలనను ఎదిరించుటకు తన చుట్టూ ఉన్న బహుజన కులాలతో సైన్యాన్ని తయారు చేసుకుని నిజాం రాజు పైన దండయాత్ర చేసి అనేక కోటలు కులగొట్టి చివరికి గోల్కొండ కోటను వశపర్చుకొని రాజ్యస్థాపన చేసిన గొప్ప బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అలాంటి వీరుని జయంతిని రాష్ట్రములోని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 18న రవీంద్రభారతి లో అధికారకంగా చేపట్టుతున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి,బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ హాజరు అవ్వుతున్నారు కావున వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి గౌడ, బీసీ,ఎస్సీ,ఎస్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు.

# కేటీఆర్ క్షమాపణ చెప్పాలి






**-హంకరపురిత మాటలు మానుకోవాలి**
**-మండల మహిళా అధ్యక్షురాలు కర్ర మాలతి రెడ్డి**

**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట :**
మహిళల పట్ల అభ్యంతరకరంగా మాట్లాడినందుకు పీసీసీ ఆదేశాలమేరకు వర్ధన్నపేట శాసన సభ్యులు కెఆర్ నాగరాజు సూచనలతో వర్ధన్నపేట మండల కేంద్రంలో ధర్నా నిర్వహించి కేటీఆర్ దిష్టి బొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా మాలతి రెడ్డి మాట్లాడుతూ మహిళలు పైసా ఖర్చు లేకుండా రాష్ట్రంలో ఎక్కడ నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే సౌలభ్యం ఈ పథకం ద్వారా లభిస్తుంది.మహిళా లక్ష్మి పథకం కింద కేవలం రూ.500లకే వంట గ్యాసు సరఫరా చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుంది.ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చి,ఇచ్చిన మాట ప్రకారం అమలు చేస్తుంటే మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ అహంకారంతో కండ్లు నెత్తి కెక్కి మహిళలను కించపర్చే విధంగా,అవమానించే విధంగా మాట్లాడటం దుర్మార్గం అని అన్నారు. బస్సు లో బ్రేక్ డ్యాన్స్ లు,రికార్డు డ్యాన్సులు సంబోధించడం తీవ్రంగా మహిళా కాంగ్రెస్ పార్టీ పక్షాన కండిస్తున్నామని అన్నారు. ఇలాంటి మాటలు పునరావృతం అయితే చీపురు కట్టలతో తరిమి,తరిమి కొట్టడం కాయమని అన్నారు.రాష్ట్ర ఆడపడుచులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమములో మహిళా మండల నాయకురాలు తీగల సునీత గౌడ్,దేవేంద్ర యాదవ్,వర్ధన్నపేట టౌన్ ప్రెసిడెంట్ మైస సురేష్, కౌన్సిలర్ సమ్మెట సుధీర్ గౌడ్, జిల్లా నాయకులు నాంపల్లి రవీందర్,మాజీ టౌన్ ప్రెసిడెంట్ చిదిరాల కుమారస్వామి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్లేపాక సమ్మయ్య,కొత్తపెల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు తాల్లపెల్లి యాదగిరి గౌడ్ ,మండల నాయకులు కొండేటి బాలకృష్ణ,ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్,కర్ర శ్రీనివాస్ రెడ్డి,టౌన్ నాయకులు శిలివేరు శ్రీధర్, మామిండ్ల సారయ్య యాదవ్,మహిళా నాయకురాలు పాక సుజాత,యూత్ మండల నాయకులు చిటూరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి చేయూత





**తరంగాలు -నర్సింహులపేట**
మరణించిన తమ చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి అండగా బాల్య మిత్రులు. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం మూడు తాండాకు చెందిన అజ్మీర సీతారాం తేది. 06.08.2024 మంగళవారం రోజున మరణించాడు. విషయం తెలుసుకున్న (1994-1995) బ్యాచ్ విద్యార్థులు సీతారాం కుటుంబాన్ని పరామర్శించి రూ. 25,000/- లు ఆర్థిక సాయన్ని మృతుడి భార్య కు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ సీతారాం చనిపోవడం చాలా బాధా కరమన్నారు. స్నేహితుని కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో నర్సింహులపేట కు చెందిన ఎన్ ఆర్ ఐ కాలసాని సుధాకర్ రెడ్డి, గుండాల బిక్షం, కొమ్ములవంచ గ్రామానికి చెందిన సలుగు నర్సయ్య, మూడు తాండాకు చెందిన అజ్మీర కోమి, వంతడుపుల గ్రామానికి చెందిన పోలోజు శ్రీనివాసచారి, పెద్ద నాగారం గ్రామానికి చెందిన కొమ్ము విరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రేపు జరగబోయే తీజ్ పండుగ వేడుకలను విజయవంతం చేయాలి

**-రాష్ట్ర గిరిజన నాయకులు ధరావత్ సురభి నాయక్,నరేష్ నాయక్**





**తరంగాలు/పాలేరు ఆర్సి:-**
రేపు ఖమ్మంలో జరగబోయే తీజ్ పండుగ వేడుకలను విజయవంతం చేయాలని రాష్ట్ర గిరిజన నాయకులు ధరావత్ సురభి నాయక్,నరేష్ నాయక్ పిలుపునిచ్చారు. వానలు బాగా కురవాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని జరుపుకునే గిరిజన సంప్రదాయ తీజ్ పండుగ అని, పెళ్లి కానీ ఆడపిల్లలు మట్టిలో విత్తనాలు నాటి భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజుల పాటు ఆరాధిస్తారు.నియమ నిష్ఠలతో ఉపవాసం చేస్తూ ప్రతిరోజు నీళ్లు పోసి పూజిస్తారు. తొమ్మిది రోజుల తర్వాత మొలకెత్తిన వాటిని నిమజ్జనం చేస్తారు.ఈ యొక్క నిమజ్జన వేడుకలను ఆట పాటలతో సంబరంగా గిరిజన తీజ్ పండుగ చేస్తారు.ఆధునిక ప్రపంచంలోను ఆచారాలను పాటిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న గిరిజన తండాలు తరతరాలుగా వచ్చిన ఆచారాలను తూచా తప్పకుండా గిరిజనులు పాటిస్తున్నారు. ఉద్యోగరీత్యా వేరు వేరు ప్రాంతాలలో స్థిరపడినప్పటికీ తీజ్ పండుగకు స్వస్థలాలకు చేరుకొని కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా తీజ్ వేడుకలు జరుపుకుంటారు.కావున రేపు జరగబోయే ఖమ్మంలో తీజ్ వేడుకలను ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన మహిళా మణులు, గిరిజన నాయకులు, అభిమానులు, గిరిజన యువతి, యువకులు, గిరిజనులందరు విజయవంతం చేయాలని రాష్ట్ర గిరిజన నాయకులు ధరావత్ సురభి నాయక్ నరేష్ నాయక్ కోరారు.

## గీత కార్మికులకు ద్విచక్ర వాహా నాలు పంపిణీ చేయాలి

**-కేజీ కేఎస్ మండల నాయకులు గుండాగాని వెంకన్న గౌడ్**

**తరంగాలు న్యూస్ -నర్సింహులపేట**
రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులను మరియు సమస్యలను గుర్తించేందుకు ఒక ఉన్నత స్థాయి కమిటీ వేసి సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల నాయకులు గుండా గాని వెంకన్న గౌడ్ అన్నారు.. శుక్రవారం మండల కేంద్రము లో ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకన్న మాట్లాడుతూ గీత వృత్తి ప్రమాదకరమైనది అని సేఫ్టీ మొక్కుల ఇంకేం పెంచే ఎక్కువ సంఖ్యలో వృత్తిలో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరిని ప్రతి సొసైటీని ఎంపిక చేసుకొని సేఫ్టీ మూకులు ఇవ్వాలని దానితో పాటు తాటి వనాలు లేకపోవడంతో కొన్ని మైళ్ళ దూరం నడవవలసి వస్తున్నాయి అని శ్రమ ఎక్కువవుతుంది కాబట్టి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ సహచర మంత్రివర్యులతో మాట్లాడి ముఖ్యమంత్రిగా ని ఒప్పించి గీత కార్మికులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రతి సొసైటీని రాష్ట్ర ప్రభుత్వం రెన్యువల్ చేయాలని అనుభవం కలిగిన ప్రతి ఒక్కరికి సభ్యత్వం నమోదు ఎక్సైజ్ శాఖ అధికారులు ఇవ్వాలని వారు కోరారు. గ్రామాలలో తాటి ఈత పరిశ్రమలు ఏర్పాటు చేసి బెల్ట్ షాప్ లను బంద్ చేయాలని చెరువు కట్టలు ప్రభుత్వ భూములలో మరియు తాటి ఈత వనాలు నాటాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దోమల యాదగిరి గౌడ్ గాడి పెళ్లి శ్రీనివాస్ గౌడ్ చిర్ర సతీష్ గౌడ్ డోనికిన ఉపేందర్ గౌడ్ గాడిపల్లి నాగముని గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ మతస్తులపై దాడి చేయడం బాధాకరం







**తరంగాలు హుజూర్నగర్ ప్రతినిధి**
నేరేడుచర్ల మండల జేఏసీ చైర్మన్ నోముల మల్లేశం బాంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు హింసకాండ కు వ్యతిరేకంగా నేరేడుచర్ల లో జరిగిన ప్రజా సంఘాల వారు మాట్లాడుతూ...బంగ్లాదేశ్ లో మైనారిటీ మతస్తు లపై జరుగుతున్న మారణ కాండను గమనిస్తే, సభ్య సమాజం తలదించుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని, నాగరిక సమాజంలో జీవిస్తున్నామా లేక అనాగరిక..... ఆదిమ మానవుడి కాలంలోనే ఉన్నామా అని అర్థం కావడం లేదని, బలహీనవర్గాలపై బలవంతులు దాడి చేయడం మొదలు పెడితే ప్రపంచంలో మానవ మనుగడ ప్రశ్నార్థకమవుతుందని, ప్రపంచంలో ఏ మూలన ఉగ్రవాదులు దాడి జరిగిందా కేవలం ఒక మతస్తుల మాత్రమే పాల్గొన్న వై నాన్ని వారు తీవ్రంగా ఖండించారు చిన్నతనం గురించి చదువుతో పాటు సంస్కారం నేర్పిన తల్లిదండ్రులు మరియు గురువుల యొక్క తప్పిదం వల్ల ఇలాంటి దుష్ప్రభావాలు ఏర్పడ్డాయని, మతం అనేది వ్యక్తిగత మైనదని ఎవరికి ఇష్టం వచ్చిన మతం లో వారు ఏ మతంలో అయినా చేర వస్తది ఏ దేవుడనైనా పూజించవచ్చని కానీ మరో మతం పై దాడి చేయడం మాత్రం క్షమించరాని నేరమని వారు అభిప్రాయపడ్డారు కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మెట్టు వేణుగోపాల రెడ్డి, పాల్వాయి రమేష్, బాల వెంకటేశ్వర్లు, చిలక రాజు శ్రీను, కొమర్రాజు వెంకట్ తాళ్లూరి రమేష్, రాచకొండ చంద్రశేఖర్, రాచకొండ శ్రీనివాస్ సంకల మద్ది సత్యనారాయణ రెడ్డి, ఉరి మళ్ల రామ్మూర్తి, గజ్జల లక్ష్మణ్, పారేపల్లి అశోక్, వీరవెల్లి శ్రీలత జూలూరు అశోక్ కాలం నాగయ్య, కొత్త లక్ష్మణ్ తదితరులు ఉన్నారు

## తుము నీళ్ల కోసం ఎదురుచూస్తున్న రైతులు

**-నర్సంపేట పట్టణంలోని పంట పొలాలు,కాలవల్లో చెత్తాచెదారంతో నిన్ఫిపోయింది.**
**-పూటిక తీయించండి అంటున్న రైతులు**







**తరంగాలు /చెన్నారావు పేట:**
వరంగల్ జిల్లా, నర్సంపేట పట్టణంలోని నెక్కొండ రోడ్డు సమీపంలోని పంట పొలాలు నీళ్లు లేక ఎండిపోతున్నాయి. ఈ పంట పొలాలన్నీ కూడా మాదన్నపేట తుమ్ కాల్వ పై ఆధారపడి ఉన్నాయి కానీ ఇప్పుడు ఆ కాలువ పూర్తిగా పుటికతో నిండిపోయింది.మాదన్నపేట తుమ్ కాల్వపై ఆధారపడ్డ పంట పొలాలన్నీ కూడా ఎండిపోయే పరిస్థితి నెలకొంది. వర్షాకాలం మొదలైనప్పటికీ ఈ ప్రాంతంలో ఇంకా మోస్తాదు వర్షాలు కురువకపోవడంతో చెరువుల్లో నీళ్లు ఇంకా మత్తడి దూకలేదు.దాదాపుగా మత్తడి నీళ్లతోటే కొన్ని వందల ఎకరాలు పారనున్నాయి. కానీ ఇప్పుడు కనీసం తుమ్ నీళ్లతో కూడా పంటలు పండించే అవకాశం లేకపోయింది. వెంటనే అధికారులు స్పందించి కాలువలోని చెత్త చెదారం మరియు పూటికను తీసి పంట పొలాలకు నీరు అందేలా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## గ్రామపంచాయతీల్లో సిపిఎం ఎర్రజెండా ఎగరవేయాలి

**-సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బండి రమేష్**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
ఖమ్మం తిరుమలాయపాలెం మండలం: రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో పిండిప్రోలు తో పాటు మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో ఎర్రజెండా ఎగరవేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ పిలుపునిచ్చారు.శుక్రవారం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరించడంలో విఫలం అయ్యాయని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి విడత రెండో విడత రుణమాఫీలో అందరికీ మాఫీ కాలేదని కొంతమందికే రుణమాఫీ జరిగిందని తెలిపారు.జిల్లాలో పల్లె సీమల్లో పారిశుద్ధ్య లోపంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్న పాలక ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ఆరోపించారు. గ్రామపంచాయతీల సర్పంచుల పదవీకాలం ముగియటంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో పల్లె సీమల్లో అభివృద్ధి కుంటుపడి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను,సిపిఎం మండల పార్టీ సభ్యులు పద్మనాభలో పద్మనాబుల సుధాకర్,పప్పుల ప్రసాద్,సిపిఎం గ్రామ కార్యదర్శి దొడ్డ లింగస్వామి,సిపిఎం మాజీ కార్యదర్శులు రామనబోయిన రవి,పప్పుల ఉపేందర్,గౌతమి విద్యాసంస్థల డైరెక్టర్ కాంపాటి బాబురావు, దొండేటి నిర్మలరావు,పిట్టల పాపారావు,చామకూరి వీరన్న, నాగటి సురేష్,దామల్ల వీరభద్రం,తదితరులు పాల్గొన్నారు.

# మా పైసలు మాకు ఇవ్వండి

**-గ్రామపంచాయతీ చుట్టు గ్రామస్తుల ప్రదక్షిణలు**
**-పైసలు వసూలు చేసి రెండు సంవత్సరాలైనా ప్రజలకు మాత్రం కార్డులు ఇవ్వలే**
**-175 మంది దగ్గర 350 నుంచి 400 వరకు వసూలు**



**తరంగాలు/ నర్సింహులపేట:** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం రామన్నగూడెం గ్రామంలో మినరల్ వాటర్ కార్డులు ఇస్తామని చెప్పి రెండు సంవత్సరాల క్రితం 175 మంది దగ్గర 350 నుంచి 400 వరకు డబ్బులు వసూలు చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రామన్నగూడెం గ్రామంలో డబ్బులు ఇచ్చిన ప్రజలు కొన్ని రోజులుగా గ్రామపంచాయతీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. డబ్బులు తీసుకొని రెండు సంవత్సరాలు అయినా కార్డులు మాకు అందలేదు. ఇస్తే కార్డులైన మాకు ఇవ్వండి లేదంటే వసూలు చేసిన డబ్బులు అందరికీ పంచాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**పంచాయతీ కార్యదర్శి సాయిరెడ్డి వివరణ:** రామన్నగూడెం గ్రామంలో మినరల్ వాటర్ కార్డులు ఇస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసి రెండు సంవత్సరాలైనా కార్డులు మాకు ఇవ్వలేదని గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ కార్యాలయానికి ప్రతిరోజు వచ్చి అడుగుతున్నారు. ఎవరు వసూలు చేశారో తెలుసుకొని ప్రజలకు కార్డులైన ఇప్పిస్తా లేదంటే ఎవరి పైసలు వారికి ఇప్పించేలా చూస్తానని వివరణ ఇచ్చారు.

## ఈ నెల 21న భరత్ బంద్ ను విజయవంతం చేయండి.



**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /** జాతీయ మాలమహానాడు పిలుపు. ఎస్సి వర్గిగ్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో భారత్ బంద్. మాలమహానాడు జిల్లా అధ్యక్షులు పౌల్ రాజ్ పిలుపు. సుప్రీం కోర్టు ఇచ్చిన వర్గీకరణ తీర్పు కు వ్యతిరేకంగా ఈ నెల 21 వ తారీఖున న జరిగే భారత్ బందు ,ని జయప్రదం చేయాలని మాల మేధావులు మాల ఉద్యోగులు మాల విద్యార్థులు ఐకమత్యంగా ఈ యొక్క బందు లో పాల్గొని విజయవంతం చేయాలని ,స్థానిక ఎ ఎం సి ,కాలని లో జరిగిన సమావేశంలో భద్రాద్రి జిల్లా మాల మహానాడు అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజు ,పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో చింతూరు డివిజన్ అధ్యక్షులు దేగల వంశీ ,పుట్టి రవి ,నక్కా సందీప్, కనకరాజు ,దేగల శివయ్య ,చీకటి దశింబాబు ,బర్ల రామకృష్ణ, బన్నీ , నాని , వినయ్ ,పల్లాంటి వెంకన్న , ప్రవీణ్ ప్రకాశ్,చిన్నా , సంజీవ్..తదితరులు పాల్గొన్నారు

## కన్నుల పండువగా వరలక్ష్మీ వ్రతం

**-వ్రతాన్ని ఆచరించిన ఆర్యవైశ్య మహిళలు**





**తరంగాలు ప్రతినిధి/ జఫర్గడ్** మండల కేంద్రంలోని శివాలయంలో ఆర్యవైశ్య మహిళలు కన్నులపండువగా వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా ఆచరించారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి ఓడిబియ్యం,పసుపు కుంకుమలను సమర్పించారు. పురాణాల ప్రకారం భూలోకంలోని మహిళలు పసుపు కుంకుమలతో,సుఖ సంతోషాలతో ఉండాలంటే ఏం చెయ్యాలని మహాశివున్ని పార్వతీదేవి అడగడం జరిగింది. ప్రతిఏటా శ్రావణమాసంలో వచ్చే రెండవ శు క్రవారం రోజున వరలక్ష్మీ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించే మహిళలు అన్ని విధాలుగా బాగుంటారని చెప్పడం జరిగింది. కాగా పూజలు నిర్వహించిన వారిలో కమల, సమత అంబిక శ్రావ్య, శ్వేత, మాధవి,ధనమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి





**-ఎంజీఎం,ఎంఎస్ఎస్ వై ఆసుపత్రులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**
**-టిజీఎమ్ఐడిసి ద్వారా మెడిసిన్స్ కొనుగోలు**



**తరంగాలు/వరంగల్ జిల్లా బ్యూరో :** ఎంజీఎం ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంజీఎం ప్రభుత్వ ఆసుపత్రి తో పాటు ఎంజీఎంకు అనుబంధంగా కొనసాగుతున్న కాకతీయ మెడికల్ కళాశాల ప్రాంగణంలో గల పి ఎం ఎస్ ఎస్ వై ఆసుపత్రులను కలెక్టర్ తనిఖీ చేసి రోగులకు అందిస్తున్న సేవలు పరిశీలించారు. ఈ నందర్బంగా ఆసుపత్రిలోని అన్ని విభాగాలను కలెక్టర్ కలియతిరిగి ఓపి సేవలు, ఆన్లైన్ రిజిస్ట్రేషన్ లను పరిశీలించారు. ఓ పి లో అందుతున్న సేవలను పరిశీలించి అందిస్తున్న వైద్యం గురించి నేరుగా రోగులను అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ లో ఔషధాల పంపిణీ రికార్డులను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రతి ఔషధం ఈ ఔషధీ ప్రకారం ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో కుక్కకాటుకు నర్సు తీసుకెళుతున్న అంటి రాబిస్ మందుల గడువు తేదీలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం వైరల్ జ్వరాలు ఆసుపత్రిలో ఎంత మంది వ్యాధి గ్రస్థుల వివరాలను ఆరా తీశారు. ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వివిధ రకాల వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూ, మలేరియా లాంటి ప్రమాదకర జ్వరాల బారిన పడిన రోగులను నిరంతర పర్యవేక్షిస్తూ ప్రత్యేక వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉంటూ కావలసిన మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జ్వరం (ఫీవర్) సంబంధిత కేసులు ఏ సెగ్మెంట్ లో ఎక్కువగా నమోదయ్యాయో విశ్లేషించుకుంటూ బ్లడ్ బ్యాంకు(రక్త నిధి) లో ఎంత మేరకు రక్తం అందుబాటలో ఉందో రక్త పరీక్షలు ఎలా జరుగుతున్నాయి, ఎక్కడైతే వ్యాధుల నిర్ధారణ జరిగిన ప్రాంతాలు ఉన్నాయో, ఏయే ప్రాంతాల నుండి కేసులు వస్తున్నాయో గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయి లో పర్యటించి స్థానికం గా పి ఎం ఎస్ ఎస్ వై, ఎంజీఎం హాస్పిటల్ లో కొనసాగుతున్నందున వరంగల్ జిల్లా అడ్మినిస్ట్రేషన్ పరిధిలో ఉన్నందున పరిశీలించడం జరిగిందని, కార్డియాలజీ, న్యూరాలజీ, మూత్రపిండాలకు సంబందించిన చికిత్స (డయాలసిస్) అందించడానికి 14 బెడ్ ల తో ఏర్పాటు చేసే విభాగం తుది దశలో ఉందని, త్వరలో పూర్తి చేసి అందిబాటులోకి తీసుకురావాలని అన్నారు. కొన్ని ముఖ్యమైన పరికరాలు అందుబాటులో లేవని తమ దృష్టికి వచ్చిందని, వాటిని టిజీఎమ్ఐడిసి ద్వారా తెప్పించి ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్యారసిటమాల్ క్లోరోఫిన్ డెంగ్యూ వ్యాధి ప్లేట్ లేట్స్ కు సంబంధించిన మందులు తగిన మోతాదులోనే అందుబాటు లో ఉన్నాయని, అసంక్రమిత వ్యాధులైన బిపి గుండె సంబంధిత వ్యాధుల కు సంబంధించి మందులు వెంటనే టిజీఎమ్ఐడిసి నుండి తెప్పించే ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం జి ఎం సూపరింటెండెంట్ డాక్టర్ చిలుకమురళి, ఆర్ ఎం ఓ లు మురళి, రోషన్ , తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను ఎంపీ రఘురాంరెడ్డి పరామర్శ

**-అండగా ఉంటామంటూ అభయం**





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సత్తుపల్లి నియోజకవర్గం లో పలు గ్రామాల్లో పర్యటించారు. ఇటీవల కాంగ్రెస్ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, ప్రేమలత దంపతులు హఠాన్మరణం చెందగా ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి శుక్రవారం బిల్లు పాడు గ్రామంలోని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబుతో కలిసి మృతుల చిత్రపటాల వద్ద నివాళులర్పిం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కృష్ణమూర్తి కుమారులు కిషోర్, రాములను ఓదార్చారు. అనంతరం ఎంపీ ఎన్నికల కాలంలో వివిధ కారణాలతో మృతి చెందిన వారి నివాసాలకు వెళ్లి.. కుటుంబ సభ్యులను ఓదార్చారు. సూరయ్య బంజర తండాలో భూక్యా రాము, లంకా సాగర్ గ్రామంలో ధరంసోతు కిరణ్ కుమారుడు చనిపోగా వారి చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. ఆర్థిక సాయం అందజేసి..కాంగ్రెస్ పార్టీ, తాను అండగా ఉంటామని అభయమిచ్చారు. క్రీసెంట్ ఫార్మా కంపెనీ యజమాని ఎస్కే. జానీమియా తల్లి రాబియా బీ అనారోగ్యంతో చనిపోగా.. వారి నివాసానికి వెళ్లి మృతదేహం వద్ద నివాళులర్పించారు. ఆమె కుమారులు జానీ మియా, అబ్దుల్ రెహమాన్ లను ఓదార్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ నాయకులు పాప బత్తిని నగేష్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు దీవెల కృష్ణయ్య, కొప్పుల చంద్రశేఖర్ రావు, కొమ్మినేని బాబు, కొమ్మినేని వెంకటేశ్వర్లు, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, కేశవరెడ్డి, నారా పోగు వెంకట్, జోసఫ్, మల్లికార్జున్, శ్రీను, రామ అప్పారావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## స్వధార్ మహిళలకు చీరలు పంపిణీ

**-డాక్టర్ అనితా రెడ్డి**



**తరంగాలు ప్రతినిధి /హన్మకొండ** అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఆద్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా హన్మకొండ లోని స్వధార్ వసతి గృహం ఆశ్రమంలో మహిళలకు కొత్త చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ఇక్కడ ఉండే స్వదార్ మహిళలు పేద మహిళలు అని వారికి పండుగ సంతోషం అందించాలని మహిళలకి ఎంతో ఇష్టమైన కొత్త చీరలు అందించామని అన్నారు. పండుగ అంటే మనం మాత్రమే సంతోషంగా ఉండటం కాదని పది మందికి ఆ సంతోషాన్ని పంచగలగాలని అన్నారు, ఇక్కడ ఉన్న మహిళలు ఇక్కడ ఇచ్చే స్వయం ఉపాధి శిక్షణ లో రావించి అభివృద్ధి చెందాలవి డాక్టర్ అనితా రెడ్డి అన్నారు, మహిళలు తలచు కుంటే సాధించలేనిది ఏది లేదని, వచ్చిన అవకాశాలు వినియోగిం చుకుని ఆర్థికాభివృద్ధి చెందాలని డాక్టర్ అనితా రెడ్డి మహిళలకు సూచించారు. ప్రతి ఒక్కరూ తోచిన మేర సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి, స్వధార్ శైలజ, సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు గ్రహీత మందుల ఉప్పలయ్య కు శుభాకాంక్షలు తెలిపిన

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్**
**నర్సింహులపేట పేట మండలం జయపురం వాసికి అవార్డు రావడం సంతోషకరం**



**తరంగాలు న్యూస్- నర్సింహుల పేట** క్రమశిక్షణ కష్ట ం సిద్ధాంతాన్ని నమ్ముకుని పనిచేస్తే మంచి నాయకత్వం తయారవు తుందని, భవిష్యత్తులో అంబేద్కర్ బావ జలాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లి ప్రతి కులం చదువుల్లో రాణించేందుకు మహనీయుల బాటల్లో నడవాలని జీనుకల రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి ఆలయానికి పోటెత్తిన భక్తులు







**తరంగాలు ప్రతినిధి /వరంగల్ :**
తెలుగింటి ఆడపడుచుల ముఖ్యమైన పండుగలో శ్రావణమాసం లో వచ్చే వరలక్ష్మీ వ్రతం ప్రముఖమైన పండుగ. శుక్రవారం వరలక్ష్మి వ్రతం కావడంతో భద్రకాళీ అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి అమ్మవారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. భక్తులకు అమ్మవారి దర్శనం నిమిత్తం విశిష్ట దర్శనం,ప్రత్యేక దర్శనం, సర్వ దర్శనం తో పాటు చల్లటి త్రాగునీరు, భక్తులకు చలువ పందిర్లు తదితర ఏర్పాట్లు చేసినట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి, సహాయ కమీషనర్ శేషు భారతి తెలిపారు.

**అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ బలరాం నాయక్...**
భద్రకాళి అమ్మ వారిని ఎంపీ బలరాం నాయక్ శుక్రవారం దర్శించుకున్నారు. దేవాలయ కార్యనిర్వహణాధికారి, సహాయ కమీషనర్ శేషు భారతి ఎంపీ బలరాం నాయక్ కు దేవాలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు ఎంపీ బలరాం నాయక్ కు అమ్మవారి ఆశీర్వచనములు అందజేసి ఆశీర్వదించారు.

## రేపు వర్ధన్నపేటలో రాష్ట్ర ప్రతినిధులసమావేశం

**-జయప్రదం చేయాలని పిలుపునిచ్చిన**
**-తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య**



**తరంగాలు ప్రతినిధి /వర్ధన్నపేట :**
ఈనెల 18వ తేదీన వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని( తక్షశిల జూనియర్ కాలేజీలో) ఆదివారం రోజున తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రతినిధుల సమావేశాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో జన్ను నరసయ్య పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం బలోపేతం కై రాష్ట్ర జిల్లా మండల గ్రామస్థాయి లో పున నిర్మాణము కై చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల మహేష్, జిల్లా కార్యదర్శి తాటికాయల వివేక్, జిల్లా ప్రచార కార్యదర్శి దుబ్బ ఎల్లయ్య,రాష్ట్ర నాయకులు మల్లెపాక చంద్రమౌళి తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు జంగిలి భాస్కర్, లూనావత్ మంగ్య నాయక్ రామగిరి, రామస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న ఎంపీఎస్ఓ వనిత



**ఎల్బీనగర్ తరంగాలు**
లంలో మండల ప్లానింగ్ స్టాటస్టికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహించే ఏ. వనిత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వారి శాఖ లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా ప్రశంసా పత్రం ను అందుకున్నారు. ఈ సందర్భంగా వనిత మాట్లాడుతూ అవార్డు రావడం పట్ల ఎంతో సంతోషాన్నిచ్చిందని, అదేవిధంగా పని పట్ల మరింత బాధ్యత పెరిగింది అన్నారు. అవార్డు రావడానికి సహకరించిన హైదరాబాద్ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి డాక్టర్ సురేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# నిబంధనలు పాటించని ఆసుపత్రుల పై కఠిన చర్యలు






**-వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా**

**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**
నిబంధనలు పాటించని ఆసుపత్రిల పై కఠిన చర్యలు తీసుకొంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా స్థాయి ప్రైవేట్ క్లినికల్ ఎస్టాబ్లిషమెంట్ ఆక్ట్, డెంగ్యూ కేసుల నివారణపై జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ సత్య శారదా చైర్మన్ హోదాలో హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రైవేట్ క్లినిక్కులు, పోలీ క్లినికులు హాస్పిటల్స్ తప్పనిసరిగా నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాలు. జిల్లాలోని అన్ని క్లినిక్కులు, పోలీ క్లినిక్కులు, ల్యాబ్ లు, హాస్పటల్స్ , వెల్నెస్ సెంటర్లు, ఫీజియోథెరఫీ సెంటర్లు, ఐ క్లినిక్కులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి, అలాగే జిల్లాలోని ఆయుర్వేద, యునాని, హెూమియో, సిద్ధ, యోగ, నేచురోపతి వంటి అన్ని ఆసుపత్రులు, క్లినిక్కులు కూడా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని లేనిచో పెనాలిటీ, సీజ్ చేయటము, అటువంటి క్లినిక్కులు, ఆసుపత్రలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడునని తెలిపారు. జిల్లాకలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ప్రతి క్లినిక్, డయాగ్నొస్టిక్ సెంటర్, హాస్పటల్స్, ఆయుష్ సెంటర్లను కూడా తనికీ చేసి నిబంధనల ప్రకారం లేని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడుసునని తెలిపారు. ఆర్ ఎమ్ పి,పి ఎంపీ వైద్యులు పేరుకు ముందు డాక్టర్ అని రాసుకోకుడదని వారి కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలనీ ఇంజెక్షన్లు, సెలైన్ లు పెట్టరాదని అల్లోపతీ వైద్యం చేయరాదని వారి దగ్గర మందుల నిల్వ ఉంచుకోరాదని అయన తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులు, నర్సింగ్ హెూంలలో ఆయుష్ వైద్యులని డ్యూటీ మెడికల్ ఆఫీసర్ గా కానీ (లేదా) వైద్యం చెయటంకు కానీ నియమించుకో కూడదని, నియమించుకున్నచో చట్ట ప్రకారం అటువంటి హాస్పిటల్స్ పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. విదేశాలలో వైద్య విద్య అభ్యసించిన డాక్టర్లు తప్పనిసరిగా ఎఫ్ ఎమ్ జి ఈ టెస్టులో ఉతీర్ణులై, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లో రిజిస్ట్రేషన్ చేయించుకొని తర్వాతనే ప్రాక్టీస్ కానీ హాస్పటల్స్ లో పని చేయటం కానీ చేసుకోవాలని తెలిపారు. చాలా మంది విదేశీ వైద్యులు ఎఫ్ ఎమ్ జి ఈ పరీక్షా పాస్ కాకుండానే హాస్పిటల్స్ లో పని చేస్తున్నారని, ప్రాక్టీస్ కూడా చేస్తున్నారని మా దృష్టికి వచ్చిందని మా ప్రత్యేక బృందాల తానికీలలో వైద్యులు పాస్ కాకుండా తెప్రతి వైద్యుడు కూడా " ప్రిస్కిప్షన్ లేజిబుల్ గా" మాత్రమే వ్రయాలని కోరారు. ప్రతి క్లినిక్, పోలీక్లినిక్, నర్సింగ్ హెూమ్, హాస్పటల్స్, ఆయుష్ క్లినికల్, పోలీ క్లినిక్ ఆసుపత్రుల వారు వారి వారి సెంటర్లలో వసూలు చేయి ఫీజుల వివరములు తప్పనిసరిగా తెలుగు, ఇంగ్లీష్ భాషలో రిసెప్షన్ నందు బోర్డులు ఏర్పాటు చేయాలనీ, ఆ ప్రకారమే రోగుల నుండి చార్జీలు వసూలు చేయాలనీ, అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పరిశుభ్రత, సౌకర్యాలు అందించే విషయంలో ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని వారి, వారి ఇంస్టిట్యూట్స్ పని చేసే వైద్యులు వారి రిజిస్ట్రేషన్ నంబర్లు, వారి వారి విద్యార్హతలు కూడా రిసెప్షన్ వద్ద ప్రదర్శించాలని కోరారు. ప్రతి ఆసుపత్రి , నర్సింగ్ హెూమ్ నిర్ణయించుకున్న రేట్స్ (రాక్ రేట్లను) ప్రతి సంవత్సరం జూన్ నెల మొదటివారంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో అందచేయాలని లేనిచో కఠిన చర్యలు తీసుకోనున్నట్టు హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో సీజరియన్ రేట్ ఎక్కువగా ఉంది కాబట్టి తప్పనిసరిగా ఇండికేషన్ ఉన్న కేసులకు మాత్రమే సి-సెక్షన్ కాన్పులు చేయాలి. అనవసరంగా ఇది ఇండికేషన్ కాకుండా సి-సెక్షన్ కాన్పులు చేస్తే వైద్య అధికారులు కేసు ఆడిట్ చేసి అనవసరంగా సి సెక్షన్ చేసిన హాస్పిటల్స్ పై చర్యలు తీసుకుంటారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కు రాసి సదరు వైద్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఎమ్ టి పి రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు మాత్రమే నిబండలంకు లోబడి ఇద్దరు డాక్టర్ల సమక్షలో అబార్షన్ చేయాలనీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు లేకుండా అర్హత లేని డాక్టర్లు అబార్షన్ చేస్తే చేస్తే ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి నెల చేసిన వివరాలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యాలయంలో అందించాలని కోరారు. గైనకాలజిస్ట్, ఏ ఆర్ టి, సరోగసి లెవల్ -1,లెవల్ -2 రిజిస్ట్రేషన్లు కలిగిఉన్న వారు మాత్రమే ఐ వి ఎఫ్ సెంటర్లు నడుపుకోవడానికి అర్హులు అని లెవల్ -1, లెవల్ -2 సర్టిఫికెట్స్ లేని వారు ఐ వి ఎఫ్ సెంటర్ అని పేరు పెట్టుకోరాదని అయన తెలిపారు. ఆలా పెట్టుకున్నారని మా ప్రత్యేక తనికీ బృందాలు గుర్తించినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. వచ్చిన జబ్బుల గురుంచి పేషెంట్లకు తప్పనిసరిగా వారికీ అర్ధమయ్యే భాషలో వివరించాలని, జబ్బుకు అయ్యే ఖర్చులని కూడా ముందుగానే వివరించాలని, రోగుల హక్కులు, బాధ్యతలు ప్రతి ఆసుపత్రలో తెలిపే విదంగా బోర్డులను ఏర్పాటు చేయాలనీ కోరారు. నోటిఫియాబల్ వ్యాధులు ఈజీ మలేరియా, డెంగ్యూ టీబీ, ఎచ్ ఐ వి వంటి వ్యాధులు సోకిన వారి వివరములు ప్రతినెలా జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు తెలపాలని కోరారు. జిల్లాలో తనిఖీ బృందాలు నిరంతరం క్లినిక్కులు, ఆస్పత్రులు, తనిఖి చేస్తుంటాయని, తనిఖు అధికారులకు అనుమతుల ధ్రువపత్రాలు సర్టిఫికెట్లు, సిబ్బంది వివరములు, ధరల వివరాలు, చూపించవలెనని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటరమణ మాట్లాడుతూ కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను నీటి నుండి అమలు చేస్తామని ఎవరైనా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ పి సి పి ఎన్ డి టి ఆక్ట్ లకు విరుద్ధంగా ప్రవర్తిస్తే వారిపైన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని తెలిపినారు.

# వేగవంతం గా క్యాంటీన్ మరమత్తు పనులు పూర్తి చేయండి





**-నగర మేయర్ గుండు సుధారాణి..**
**-జీ డబ్ల్యూ ఎం సి కార్యాలయ ఆవరణలో క్యాంటీన్ పరిశీలన**

**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**
వేగవంతం గా క్యాంటీన్ ఏర్పాటుకు మరమత్తు పనులు పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయ అవరణ లో ఏర్పాటు చేస్తున్న ఇందిర మహిళా శక్తి క్యాంటీన్ మరమత్తు పనులను మేయర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థవంతంగ నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ క్యాంటీన్ పనులలో వేగం పెంచాలని లోపలి వైపు ఫ్లోరింగ్ తో పాటు లైటింగ్ ఏర్పాటు చేయాలని గోడల పై క్యాంటీన్ ను తెలియజేసే చిత్రాలను ప్రదర్శించేలా వేయించాలని, క్యాంటీన్ ఆవరణ లో సి సి కెమెరాలు ఏర్పాటు చేసి కమండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసందించాలని, క్యాంటీన్ వద్ద గల చెట్లను రాళ్ళను వివిధ రంగులతో ఆకర్షణీయం తీర్చిదిద్దాలని, క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రం గా ఉండేలా చూడాలని సి ఎం హెచ్ ఓ ను మేయర్ ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో సీఎంహెచ్ ఓ డా.రాజేష్, టీపీఆర్ఓ కోల రాజేష్ కుమార్ గౌడ్, టి ఓ బిర్రు శ్రీనివాస్ టిఎంసి రమేష్ ఏ ఈ రాగి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె వెంకటరమణ పి పి టి ప్రెజెంటేషన్ చేసి జిల్లాలో ఉన్న డెంగ్యూ కేసుల వివరాలు తెలిపినారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎంజీఎం సీకేఎం కంటి దావకాన సూపరరింటెండెంట్లు, ఐఎంఏ ట్రెజరర్, ప్రోగ్రాం అధికారులు, డిప్యూటీ డిఎంహెచ్వోలు, ప్రైవేట్ హాస్పిటల్ వైద్యులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**